ఆంధ్రజ్యోతి
20
మేడ్చల్
ఆదివారం 27 ఆగస్టు 2017

- ఆధార్‌తో అనుసంధానంపై విద్యాశాఖ కసరత్తు
- నెలాఖరులోగా ప్రక్రియ పూర్తిచేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు
- హెచ్‌ఎంలతో విద్యాశాఖ సమావేశం
- ఆన్‌లైన్‌లో విద్యార్థుల సమగ్ర సమాచారం
- గడువులోగా ఇవ్వని పాఠశాలల గుర్తింపు రద్దు
- ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశం
- మధ్యాహ్న భోజన పథకానికి ఆధార్ లింకు
- జిల్లాలో పూర్తి కావస్తున్న ప్రక్రియ

విద్యార్థుల వివరాలను విద్యాశాఖ ఆన్‌లైన్‌లో పొందుపరుస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరి సమగ్ర సమాచారం వెబ్‌సైట్‌లోనే తెలుసుకోవచ్చు. వారికి సంబంధించిన 35 అంశాల వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నారు. నెలాఖరులోగా వందశాతం నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరికలు సైతం జారీ చేశారు. జిల్లాలో మొత్తం 1149 పాఠశాలలున్నాయి. 4.13 లక్షల మంది విద్యార్థులున్నారు. మరో నాలుగు రోజులే సమయం ఉండడంతో నమోదు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.





వార్త 7 లో...

మరో 4 రోజులే...



అల్పపీడన ప్రభావంతో జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. జనజీవనం స్తంభించింది. జిల్లా వ్యాప్తంగా దాదాపు నాలుగుగంటలపాటు ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. జిల్లాలో 6 సెంటీ మీటర్లకు పైగా వర్షం పాతం నమోదైంది.

7 లో

జిల్లాలో భారీ వర్షం

కూకట్‌పల్లి జెఎన్‌ఎన్‌ఆర్‌ఎం కాలనీలో పర్యటించిన కలెక్టర్

అర్హులైన మహిళలకు
బతుకమ్మ చీర

- వచ్చే నెల18 నుంచి పంపిణీ
- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్

7

మైనారిటీ యువతకు
'ఉపాధి'పై శిక్షణ

- 18 నుంచి 35 ఏళ్ల అభ్యర్థులు అర్హులు
- నెల నుంచి ఆరు నెలల వరకు ఉచితంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు
- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయకుమారి

2



పూజల్లో పాల్గొన్న ఎంపీ మల్లారెడ్డి

కొలువుదీరిన
గణనాథులు

- భక్తిశ్రద్ధలతో ఏకదంతుడికి పూజలు
- గణపతిబప్పా మోరియా అంటూ మార్మోగుతున్న మండపాలు
- విభిన్న ఆకారాలతో ఆకట్టుకుంటున్న గణపతులు

వార్త లోపలి పేజీల్లో

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

మైనారిటీ యువతకు

'ఉపాధి'పై శిక్షణ

● 18 నుంచి 35 ఏళ్ల అభ్యర్థులు అర్హులు

● నెల నుంచి ఆరు నెలల వరకు ఉచితంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు

● మేడ్చల్ జిల్లా

మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయకుమారి

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్ జిల్లా ప్రతినిధి)



మైనారిటీల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మైనారిటీలకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది. పేదరికంతో తమ పిల్లలను చదివించలేని కుటుంబాలకు చేయూతనిస్తుంది. ముస్లిం, క్రైస్తవులు, జైనులు, పార్శియన్ల విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలను మంజూరు చేసింది. ఆయా పాఠశాలల్లో మైనారిటీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పిచేందుకు చర్యలు తీసుకుంటుంది. అదేవిధంగా పలు కోర్సులు చేసిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సన్నాహాలు చేసింది. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణను ఇచ్చేందుకు తీసుకుంటున్న చర్యలపై మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయకుమారి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పదో తరగతి, ఆపైగా చదువుకున్న అభ్యర్థులకు ప్రభుత్వం ఉచితంగా ఉపాధి కోర్సులను అందిస్తుంది. జిల్లాలోని మైనారిటీ యువతకు ఈ అవకాశాలు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. మండలాల వారీగా మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నాం. పలు కోర్సులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వీటిలో మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు గల కోర్సులు కూడా ఉన్నాయి. ఐటీ స్కిల్స్ ఈసీఐఎల్, ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్, బ్యూటీషియన్ కోర్సులు మూడు నెలల పాటు శిక్షణను ఇవ్వనున్నారు. అదేవిధంగా సెక్యూరిటీ సిస్టమ్ 400 గంటలు, లైట్ మోటర్ వెహికిల్, హెవీ మోటార్ వెహికిల్, 30 రోజులు, పారా మెడికల్ కోర్సు 4, 6 నెలలు, కమ్యూనిటీ టెక్నికల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆరు నెలల పాటు శిక్షణను ఇస్తారు. సెట్విన్ 3 నెలలు తదితర కోర్సులను పదవ తరగతి, గ్రాడ్యుయేషన్, డిగ్రీ, పీజీ తగిన విద్యార్హత గల అభ్యర్థులు అర్హులు. 2017-18 సంవత్సరానికి గానూ 5,6,7 తరగతుల్లో ప్రవేశాలు పూర్తి చేశాం. అన్ని గురుకుల పాఠశాలల్లోనూ సీట్లను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నాం. జిల్లాలో నాలుగు మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది. వీటిని జిల్లాలో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ బాలురు, మల్కాజ్‌గిరి, ఉప్పల్‌లో బాలికల గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది. వీటిలో మొత్తం 940 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ సంవత్సరంలో జిల్లాకు మరో నాలుగు పాఠశాలలను మంజూరు చేసింది. వీటిలో మేడ్చల్‌లో బాలురు, మేడ్చల్, బాలానగర్, కుత్బుల్లాపూర్‌లో బాలికల పాఠశాలలు ఉన్నాయి. సీట్లన్నీ భర్తీ చేశాం.

స్వయం సమృద్ధితో..

ఉపాధి పొందుతున్న మహిళలు

● రుణ సహాయంతో ఉపాధిని ఎంచుకున్న సభ్యులు

● వ్యాపారాల్లో సైతం రాణిస్తున్న వైనం

● స్వయం సహాయక సంఘాల ద్వారా పొదుపు లక్ష్యం

● భర్తలకు చేదోడు వాదోడుగా ఉపాధి మార్గాలు



సమావేశమైన మహిళా సంఘం సభ్యులు

కొడంగల్: సమాజంలో మహిళలంటే వంటింటికే పరిమితమనే రోజులకు ఇక కాలం చెల్లిందని చెప్పవచ్చు. మహిళలు పురుషులతో సమానంగా విద్యాభివృద్ధిలో రాణిస్తూ ఉన్నత చదువులు చదివి, అత్యున్నత ఉద్యోగాల్లో సైతం స్థిరపడ్డారు. ఇందుకుతోడు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్‌లను అంది పుచ్చుకొని రాజకీయాల్లో సైతం రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇకపోతే ఎంతో కొంత చదివి ఆర్థిక స్థోమత లేని మహిళలు రోజుకో రూపాయి చొప్పున పొదుపు చేస్తూ మహిళా సంఘాల స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పడ్డారు. గ్రామాల్లో 10 నుంచి 15 మంది సభ్యులతో కూడిన సంఘాలుగా ఏర్పడి పొదుపు చేపడుతూ బ్యాంకుల ద్వారా రుణాలను పొందుతూ స్వయం సమృద్ధితో ఉపాధి పొందుతున్నారు. బ్యాంకుల నుంచి అందించిన రుణ సహాయంతో ఆసక్తి ఉన్న రంగాలపై మొగ్గు చూపిస్తూ దూసుకువెళ్తున్నారు. ఆర్థిక స్థోమత లేని మహిళా సంఘాలు బ్యాంకుల నుంచి రుణాలను పొంది కుట్టు మిషన్‌లు, అల్లికలు (ఎంబ్రాయిడరి), బీడీలను తయారు చేయడం, కిరాణ దుకాణాలు, వస్త్ర దుకాణాలు, పశువుల కొనుగోలుతో పాల విక్రయాలు తదితర వ్యాపారాలను ఎంచుకొని ఉపాధిని పొందుతున్నారు. కుటుంబంలో భర్తల సంపాదనతో పాటు మహిళలు చేపడుతున్న పనులతో చేదోడు, వాదోడుగా నిలుస్తూ ఔరా అనిపిస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలతో పెట్టుబడులు లేకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ వచ్చే ఆదాయాన్ని ఆ వ్యాపారుల పాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మహిళలు ఈ పరిస్థితిని అధిగమించేందుకు స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పడి చిన్నమొత్తాల ద్వారా పొదుపు చేస్తూ బ్యాంకుల ద్వారా రుణాలు పొంది వివిధ వ్యాపారాలతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. బ్యాంకులు వారికి అవసరపడే ఆర్థిక సహాయాన్ని అందించడంతో వడ్డీ వ్యాపారుల నుంచి విముక్తిని పొందుతున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు పలు పనులను చేపడుతూ సమర్థవంతంగా ముందుకు వెళ్లడం చోటు చేసుకుంటోంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల పరిధిలో దాదాపు 788 సంఘాలు ఉండగా, 2016-17 సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా రూ.7 కోట్లకు పైగా రుణాలను అందించగా, స్త్రీనిధి కింద రూ.4 కోట్లను సంఘం సభ్యుల అభివృద్ధికి అందించడం జరిగింది. అందులో చాలామంది మహిళలు స్వయం సహాయక సంఘాలుగా పలు వ్యాపారాలను కొనసాగిస్తూ ఉపాధిని పొందుతున్నారు. గతంలో మహిళా సంఘాలకు పావలా వడ్డీ కింద అందించిన రుణాలతో మరింత లాభం చేకూరిందని, ప్రస్తుతం పావలా వడ్డీ రుణాలను అందించకపోవడంతో భారంగా మారిందని మహిళలు వాపోతున్నారు. సంఘాల నుంచి రుణాలు పొంది చిన్న, చిన్న వ్యాపారాలతో ఉపాధి పొందుతున్న వారిని గుర్తించి సబ్సిడీ రుణాలతో మరింత ప్రోత్సహిస్తే అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు తోడు మిగతా సభ్యులకు తెలిసి రావడంతో వారు సైతం స్వయం ఉపాధి కోసం మొగ్గు చూపేందుకు అవకాశం ఉంటుంది. మరి కొంతమంది మహిళలు రుణాలను పొంది ఇంటి అవసరాలకు వాడుకోవడంతో తిరిగి చెల్లించలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. రుణాలను అందించే సమయంలో సంఘం సభ్యులకు ఉపాధి పొందేందుకు సలహాలు, సూచనలు అందిస్తే ఉపయోగం ఉంటుంది. పట్టణంలోని దాదాపు 200 మహిళా సంఘాలు కొనసాగగా, అందులో 10 సంఘాల సభ్యులు బ్యాంకు రుణాల ద్వారా స్వయం ఉపాధిని ఎంచుకొని తోటి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పట్టణంలోని జులైవాడ, ఆర్యానగర్, బాలాజీనగర్ తదితర కాలనీల్లోని గుర్రంస్వాతి, రుక్మిణి, బాలమణి, భీమమ్మ, ఆవుల శారద కుట్టు మిషన్‌లు, బీడీల తయారి, వస్త్ర వ్యాపారం తదితర వాటిల్లో రాణిస్తున్నారు.

బీడీల తయారీతో కుటుంబ పోషణ



"పెరుగుతున్న ధరలతో పొదుపు చేయడం ప్రారంభించి రూ.1 లక్ష బ్యాంకు రుణంతో బీడీల తయారీని చేపడుతున్నాం."

-రుక్మిణి, ఆర్యానగర్

చేతి నిండా పని



"ఇంట్లోనే బట్టలను కుడుతూ స్వయం ఉపాధిని పొందుతున్నా. బ్యాంకు రుణం రూ.50 వేలతో కుట్టు పనితో ప్రతి రోజు ఖర్చులు పోను రూ.200కు పైగా సంపాదిస్తున్నా."

-గుర్రంస్వాతి, కొడంగల్

కుట్టు మిషన్‌తో ఉపాధి



"మహిళా సంఘంలో చేరి ప్రతి నెల పొదుపు చేయడంతో బ్యాంకు ద్వారా అందించిన రుణంతో కుట్టు మిషన్‌ను కొనుగోలు చేసి ఉపాధిని పొందుతున్నాం."

-భీమమ్మ, బాలాజీనగర్

వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించా..



"బ్యాంకు రుణంతో భర్తతో కలిసి వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించా. వచ్చిన ఆదాయంతో కుటుంబ పోషణ, పిల్లల చదువులకు కృషి చేస్తున్నా."

-ఆవులశారద, బాలాజీనగర్

ఆధ్యాత్మికతతో అలరారుతున్న సత్యనారాయణస్వామి ఆలయం



షాద్‌నగర్‌టౌన్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయం ఆధ్యాత్మికతతో అలరారుతున్నది. ఈ ఆలయాన్ని 2000 సంవత్సరంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కట్టా నర్సింహులు స్వయంగా నిర్మించారు. 2003 జూలైలో శ్రీ చిన్నజీయర్‌స్వామి చేతుల మీదుగా ఈ ఆలయ ప్రారంభోత్సవం జరిగింది. నాటి నుంచి నేటి వరకు ఆలయంలో ప్రతి సంవత్సరం పలు పర్వదినాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా జూన్, జూలై మాసాల్లో ఆలయం వార్షికోత్సవ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు.

ముఖ్యంగా శ్రావణమాసంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఎంతో వైభవంగా ఆచరిస్తుండగా, వందలాది మంది మహిళలు పాల్గొని తరిస్తున్నారు. అలాగే శ్రీరామనవమికి సీతారాముల కల్యాణం, ఉగాదికి పంచాంగ శ్రవణం కార్యక్రమాలను ఎంతో ఘనంగా చేపడతారు. పట్టణానికి చెందిన ఎంతో మంది భక్తులు ప్రతినిత్యం ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.

ఉద్యోగవర్గం

వీఆర్వోలకు రక్షణ కల్పించండి

● రంగారెడ్డి జిల్లా యాచారం మండల వీఆర్వోల సంఘ అధ్యక్షుడు జగదీష్



యాచారం : కొంత కాలంగా వీఆర్వోలకు రక్షణ లేకుండా పోయింది. అధికారుల ఆదేశాల ప్రకారంగా నడుస్తుంటే కొంతమంది తమపై దాడులకు దిగుతున్నారు. ప్రభుత్వ, అసైన్డ్ భూములను అక్రమంగా సాగు చేయకుండా అడ్డుపడితే తమపై దాడులు జరుగుతున్నాయి. ఆత్మస్థయిర్యం దెబ్బతీసే విధంగా దాడులు జరగడం బాధాకరం. రెవెన్యూ రికార్డుల వెరిఫికేషన్ పనులపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. వెబ్‌ల్యాండ్ విషయంలో వీఆర్వోలకు ప్రత్యేక పాస్‌వర్డ్, లాగిన్ ఇవ్వాల్సి ఉంది. మహిళా ఉద్యోగినుల చేత సాయంత్రం ఐదు గంటల వరకు పనులు చేయించాలి. డీపీసీ క్రమం తప్పకుండా వేసి వీఆర్వోలకు న్యాయం చేయాలి. రెవెన్యూ ఉద్యోగులకు జిల్లాలో హౌసింగ్ స్కీం కింద పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. సీనియారిటీ ప్రకారంగా అర్హులైన వీఆర్వోలకు ఆర్ఐలుగా, సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పించాలి. ఈ విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. తమ సమస్యలను రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కల్పించుకొని తీర్చాల్సి ఉంది.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

కీసర రూరల్: కాంట్రిబ్యూటెడ్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే అమలు చేయాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటెడ్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్ ఈయూ)అధ్యక్ష, కార్యదర్శులు మల్లిఖార్జున్, రవూఫ్‌లు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని బి-బ్లాక్‌లోని టీఎన్జీవోస్ కార్యాలయంలో ఖిలాఫత్ దివస్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవుకు మద్దతుగా ఈ నెల 30, 31న ఉద్యోగులు నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న అన్ని జిల్లా కేంద్రాల్లో, డివిజన్ కేంద్రాల్లో, నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ ఒక రోజు సెలవు పెట్టి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విధానం వలన సెప్టెంబర్ 4, 2014 అనంతరం ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారి ఉద్యోగ మూలవేతనం, కరువు భత్యం నుంచి పది శాతం తీసి అందుకు సమానమైన రూపాయలు ప్రభుత్వ వాటాగా ఉద్యోగి ప్రాన్ అకౌంట్లో జమ చేస్తారు. ఈ మొత్తాన్ని ఉద్యోగి పదవి విరమణ అనంతరం వాటిని తిరిగి పొందవచ్చును. అనంతరం ఉద్యోగికి ఎటువంటి పెన్షన్ ఉండదని, ఉద్యోగ విధి నిర్వహణలో మరణించినా వారి కుటుంబానికి ఎటువంటి పెన్షన్ లభించదని తెలిపారు. ఉద్యోగి పదవి విరమణ నాటికి ఖచ్చితమైన డబ్బు లభిస్తుందన్న నమ్మకం లేదన్నారు. ఇప్పటికే ఉద్యోగంలో మరణించిన వారి కుటుంబానికి, ఈ మధ్య కాలంలో పదవి విరమణ పొందిన వారికి ఎటువంటి సహాయం అందటం లేదని వెల్లడించారు. నూతన పెన్షన్ విధానాన్ని తొలగించి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో నిర్దిష్టమైన కార్యాచరణ ప్రకటించి సీపీఎస్ రద్దు అయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా టీఎన్జీఓ కార్యదర్శి సంజీవరెడ్డి, లక్ష్మీనారాయణ, పద్మ, నిర్మల, సరస్వతి, పుష్ప, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మేడ్చల్: మేడ్చల్ పారిశ్రామిక వాడలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైంది. ఎస్‌ఐ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం పారిశ్రామిక వాడలోని క్రెఫ్ ఫర్నిచర్ కంపెనీ ప్రహరిగోడ పక్కన పడి ఉన్న మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పందుల గుంపు పీకు తినడంతో మృతదేహం గొంతు నుండి తీవ్ర రక్తస్రావమైంది. మృతుడి చేతులపై లవ్ సింబల్స్ ఉన్నాయని బీఆర్ అనే అక్షరాలు ఉన్నాయని ఎస్‌ఐ తెలిపారు. మృతదేహాన్ని మేడ్చల్ మార్చురికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాయుడు తెలిపారు.

ఇద్దరు పిల్లలతో సహ తల్లి అదృశ్యం

ఘట్‌కేసర్: ఇద్దరు పిల్లలతో కలిసి ఓ మహిళ అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. సీఐ ప్రకాష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అన్నోజిగూడ గ్రామానికి చెందిన బుక్యా రవి, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌కు చెందిన అజ్మీరా ప్రియాంకతో గతంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. వీరువురి మధ్యన పలుమార్లు గొడవలు జరగడంతో పెద్దల సమక్షంలో పంచాయితీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. నెల క్రితం ప్రియాంక భర్తతో గొడవ పడి పుట్టింటికి వెళ్ళింది. అప్పట్లో రవి సోదరుడు చర్చించి అన్నోజిగూడలో ఉండే భర్త వద్దకు తీసుకొచ్చారు. తిరిగి ఈ నెల 24న రాత్రి ఇద్దరు పిల్లలతో కలిసి ప్రియాంక కనిపించకుండ పోయింది. ప్రియాంక తండ్రి అజ్మీరా పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఇంట్లో చోరీ.. 11 తులాల నగల అపహరణ



బీరువాను పరిశీలిస్తున్న పోలీసులు

ఘట్‌కేసర్: ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బీరువాలోని 11 తులాల బంగారు ఆభరణాలు, లక్షా 44 వేల నగదును అపహరించుకుపోయారు. పోలీసుల, బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇస్మాయిల్‌ఖాన్‌గూడలోని సాయితేజ కాలనీలో నివాసం ఉండే పోలగోని నాగరాజుగౌడ్ రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. గురువారం నాగరాజు భార్య పుట్టింటికి వెళ్ళగా శుక్రవారం ఉదయం నాగరాజుగౌడ్ బయటకు వెళ్ళి సాయంత్రం వచ్చి చూసే సరికి ఇంటితాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి పరిశీలించగా బీరువా తలుపులు పగలగొట్టి ఉన్నాయి. బీరువాలోని ఆరు తులాల బంగారపు కాసుల హారం, ఐదు తులాల బంగారు గాజులతో పాటు లక్షా 44 వేల నగదును ఎత్తుకుపోయారు. ఘటన స్థలాన్ని మల్కాజ్‌గిరి ఏసీపీ సందీప్ పరిశీలించారు. దొంగలు పక్కా ప్రణాళికతో దొంగతనం చేశారనే నిర్ధారించారు. సీఐ ప్రకాష్, ఎస్‌ఐ మునిలు వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెన్షన్ విద్రోహ దినానికి సంపూర్ణ మద్దతు

● జిల్లా ఉపాధ్యాయుల సంయుక్త కార్యాచరణ సమితి

కీసర రూరల్: పెన్షన్ విద్రోహ దినంకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ఉపాధ్యాయుల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో) స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం షాపూర్‌నగర్ పాఠశాలలో జాక్టోను ఏర్పాటు చేశారు. సీపీఎస్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీ లేని మార్గంలో పోరాడతామని, పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ నెల 28న జాక్టో ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నూతన పెన్షన్ విధానానికి(సీపీఎస్) వ్యతిరేఖంగా ఉపాధ్యాయులంతా పాఠశాల స్థాయిలో నిరసన తెలియచేసి, జాక్టో ఆధ్వర్యంలో మండల స్థాయిలో తహసీల్దార్లకు, జిల్లా స్థాయిలో కలెక్టర్లకు వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులంతా సామూహిక సెలవు పెట్టి ధర్నాకు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు యం.రామలింగారెడ్డి, బి.వెంకటేశ్వర్లు, సిద్ధిరాములు, ఐలయ్య, చంద్రమోహన్, బాలరాజ్, యాదయ్య, స్వరూపారాణి, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ టవర్ ఎక్కి వ్యక్తి ఆత్మహత్యా యత్నం

ఘట్‌కేసర్: జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మాహత్య చేసుకోవడానికి 220 కేవి టవర్ ఎక్కి అరగంట పాటు పోలీసులకు, స్థానికులకు ముచ్చెమటలు పట్టించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. మహారాష్ట్రలోని పర్భాణి జిల్లా, పాలెం తాలుకా, పెండూర్ గ్రామానికి చెందిన సంజయ్ శంకర్(34) అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ్మ కాలనీలో ఉండే సోదరుని వద్దకు 15 రోజుల క్రితం వచ్చాడు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో యంనంపేట్, అన్నోజిగూడ గ్రామాల మధ్య గల 220 కెవి విద్యుత్ టవర్ ఎక్కాడు. విద్యుత్ టవర్ ఎక్కుతున్న స్థానికులు 100 నెంబర్‌కు సమాచారం అందించడంతో ఎస్‌ఐ చంద్రశేఖర్ సిబ్బందితో రంగంలోకి దిగి సంజయ్ శంకర్‌ను పైకి వెళ్లొద్దని కోరారు. అవేమి పట్టించుకోని సంజయ్ శంకర్ టవర్ పైన ఉండే విద్యుత్ తీగలను పట్టుకోవడానికి వెళ్తుండగా పోలీసులు విద్యుత్‌శాఖ ఉన్నతాదికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అయినప్పటికి సంజయ్ శంకర్ మాత్రం వినిపించుకోకుండా టవర్ పైకి వెళ్లి విద్యుత్ తీగపై కూర్చున్నాడు. పోలీసులు అతని బుజ్జగించి కిందికి రప్పించారు. దాదాపు అరగంట పాటు భయాందోళనలకు గురై పోలీసులు, స్థానికులు సంజయ్ శంకర్ సురక్షితంగా కిందికి దిగడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో విద్యుత్ సరఫరా జరిగివుంటే పూర్తిగా కాలిపోయేవాడని విద్యుత్, పోలీసులు వివరించారు. కాగా సంజయ్ శంకర్ మానసిక స్థితి సరిగా లేకపోవడంతోనే ఆత్మాహత్య యత్నం కోసం విద్యుత్ టవర్ ఎక్కాడని పోలీసులు తెలిపారు. అనంతరం అతని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశారు.



విద్యుత్ టవర్ ఎక్కిన సంజయ్‌శంకర్

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ఆదిభట్ల : తన భార్య కాపురానికి రావడంలేదని మానసిక వేదనకు గురై భర్త ఒంటిపై కిరసనాయులు పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌పరిధిలోని మన్నెగూడ సమీపంలో శుక్రవారంసాయంత్రం జరిగింది. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లెకు చెందిన ఊరకిషన్ కుమారుడు సంతోష్(25), ఇబ్రహింపట్నం మండలంలోని శేరిగూడలోని కవిత పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లులో గుమాస్తాగా పని చేస్తున్నాడు. కాగా సూర్యపేటకు చెందిన ఉమా(23)ను గత సంవత్సరం ఫిబ్రవరిలో కులాంతర వివాహం చేసుకున్నారు. గత కొంత కాలంగ దంపతులు మధ్య విభేదాలున్నాయి. తరచూ గొడవలు దిగేవారు. కాగా ఇటీవల భర్తకు చెప్పకుండ ఉమాభర్త సంతోషకు చెప్పకుండ తన పుట్టినిల్లయిన సూర్యపేటకు వెళ్లిపోయింది. తన వద్దకు రావాలని ఆమెను ఫోన్‌లో కోరాడు. అయినా ఆమె రాకపోవడంతో ఆయన మానసికంగా వేదన చెందాడు. దీంతో ఆయన తన పరువుపోయిందని ఆవేదనతో శుక్రవారం సాయంత్రం సాగర్‌ప్రధాన రహదారి పక్కన ఖాళీస్థలంలో ఎవరు లేని సమయంలో తన ఒంటిపై కిరోసిన్‌పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఉరేసుకుని వివాహిత బలవన్మరణం..



మమత (ఫైల్)

మొయినాబాద్: ఓ వివాహిత మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మండల పరిధిలోని ఎత్‌బార్‌పల్లి గ్రామానికి చెందిన ఒగ్గు మమతి (23) ఏడాదిన్నర క్రితం హైదరాబాద్‌లోని ఎప్పుగైడకు చెందిన శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. ఈనెల 21న తల్లిగారిల్లయిన ఎత్‌బార్‌పల్లికి వచ్చిన మమత ఉదయం ఇంట్లోంచి అందరు పొలానికి వెళ్లిన తరువాత ఆమె ఇంట్లోంచి వెళ్లి గ్రామ సమీపంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

కొనసాగుతున్న నిరవధిక సమ్మె

కీసర రూరల్: ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని కోరుతూ 11రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(డీఆర్‌డీఏ) ఉద్యోగులు శనివారం కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ ఆట ఆడి నిరసనను వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన వారిలో డీఆర్‌డీవో డీపీఎం సురేఖ, సెర్ప్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు విజయ, జిల్లా ప్రధాన కార్యదర్శి సరిత, సంధ్య, జయలక్ష్మి, శ్రీలత, సాయిలక్ష్మి, సుధాకర్, యూస్ఫ్ పద్మ, అన్నపూర్ణ, హఫీజ్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ ఆట ఆడుతున్న ఉద్యోగులు

బెల్లం వ్యాపారిపై పీడీ యాక్ట్

ఆమనగల్లు: హైదరాబాద్‌లోని మహరాజ్ గంజ్‌కు చెందిన బెల్లం వ్యాపారీ ఎర్రం రాజేశ్వర్‌రావుపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సుధాకర్ తెలిపారు. ఆమనగల్లు, కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలోని పలు మండలాల్లో నాటు సారా తయారీ చేస్తూ, బెల్లం, నవసాగరం పటిక విక్రయిస్తూ పట్టుబడిన వారిని విచారించగా రాజేశ్వర్ రావు వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపిన ఆధారాలతో విచారణ జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలలో రాజేశ్వర్‌రావుకు చెందిన పలు గోదాలను తనిఖీ చేయగా 40 టన్నుల బెల్లం , 150 కిలోల పటిక స్వాదీనం చేసుకొని నాలుగు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రాజేశ్వర్‌రావుపై పిడి యాక్ట్ కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

మొయినాబాద్: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వృద్ధుడు మృతిచెందాడు. మండలంలోని చీమలదరి గ్రామానికి చెందిన రత్నయ్య(65) శుక్రవారం కూతురు వద్దకు వచ్చాడు. మనవరాలు ఆరోగ్యం బాగలేక పోవడంతో ఆసుపత్రికి తీసుకొని వెళ్లాడు. ఈక్రమంలో రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడి కక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-43, వంకాయ-25, బెండకాయ-23, పచ్చిమిర్చి-23, కాకరకాయ- 18, బీరకాయ-18, క్యాబేజి-17, బీన్స్-33, క్యారెట్-41, కాలిఫ్లవర్-18, దొండకాయ-25, చిక్కుడు-43, గోకరకాయ-23, బీట్‌రూట్-23, కాప్సికం-31, ఆలుగడ్డ-15, కీరా-13, దోసకాయ-15, సొరకాయ-13, పొట్లకాయ-13, కందగడ్డ-21, అరటి-10, చామగడ్డ-25, ముల్లంగి-9.



జోరు వాన.. జనం హైరానా

- కాలనీలు, బస్తీలలు జలమయం
- భారీ వర్షానికి ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు

అల్వాల్/యాప్రాల్: శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అల్వాల్‌లోని కొత్తచెరువు, చినరాయుని చెరువు, మోత్కులకుంట చెరువు పూర్తిగా నిండాయి. హకీంపేట్ ఎయిర్‌బేస్, శామీర్‌పేట్ ఎగువ ప్రాంతాల్లో 10 సెం.మీ మేర వర్షం కురవడంతో దిగువ ప్రాంతాలైన తుర్కపల్లి, మచ్చబొల్లారం, అల్వాల్ ప్రాంతంలోని శ్రీబేకరి ప్రాంతాలు, శ్రీనివాస్‌నగర్ కాలనీ, గీతా హై స్కూల్ ప్రాంతాలు, రెడ్డి ఎన్‌క్లేవ్, సత్తమ్మకాలనీ, రాజీవ్‌నగర్, జోషినగర్, సప్తగిరి కాలనీ, ఆనంద్‌రావునగర్, జానకీనగర్, శివానగర్ తదితర కాలనీలు వరదనీటితో నిండిపోయాయి. కాలనీలోని వాహనాలు నీటిలో మునిగిపోయాయి. సెల్లార్లలో వరదనీరు చేరడంతో అపార్ట్‌మెంట్‌వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు ఇళ్లలోనే ఉండిపోయారు. అల్వాల్‌లోని వరద ముంపు ప్రాంతాలలో సర్కిల్‌లో డీసీ నళిని పద్మావతి, ఈఈ అనీల్‌రాజ్, డీఈ మహేష్, ఏఎంవోహెచ్ హెలెన్ నిర్మల, శానిటేషన్ సూపర్‌వైజర్ జలందర్ రెడ్డి సిబ్బంది ఇతర అధికారులు పాల్గొని నాలాల వద్ద సహాయక చర్యలు చేపట్టారు. రోడ్లపై వరదనీరు చేరడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్రఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కనకారెడ్డి అధికారులతో వచ్చి రెడ్డి ఎన్‌క్లేవ్, శ్రీబేకరి జంక్షన్, శ్రీనివాస్‌నగర్‌కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. కో ఆప్షన్ మెంబర్ జ్యోతి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు అల్వాల్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ శ్రీకాంత్‌గౌడ్ కూడా ఉన్నారు.

రాత్రి కురిసిన వర్షానికి యాప్రాల్‌లోని జవహర్‌నగర్, కిందిబస్తీ, ఎరుకలబస్తీ తదితర ప్రాంతాలలో వరద నీరు ముంచెత్తింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. జవహర్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కాలనీల్లో కూడా వరద నీరు చేరడంతో అధికారులు స్పందించి వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.



వరద ప్రాంతంలో సహాయక చర్యలను చేపడుతున్న అధికారులు



రోడ్డుపైకి వచ్చిన వరద నీరు

ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్, వినాయకనగర్ డివిజన్లలోని లోతట్టు ప్రాంతాలు వర్షానికి ముంపునకు గురయ్యాయి. ఈ డివిన్ల పరిధిలోని ఆర్‌కెపురం, బాలాజీకాలనీ, సైనిక్‌విహార్, దేవినగర్, న్యూవిద్యానగర్, కాకతీయనగర్, దీన్‌దయాళ్‌నగర్, జెకెకాలనీ తదితర ప్రాంతాలలోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. వరదనీటి కారణంగా ఓపెన్ నాలలు పొంగిపొర్లడంతో రోడ్లన్నీ జలమయంగా మారాయి. ఇళ్లల్లోకి ము రుగునీరు చేరడంతో తీవ్ర అసౌకర్యానికి గుర్త్యెయ్యారు. ఆర్‌కెపురంలోని వర ద ప్రాంతంలో మేడ్చల్‌మల్కాజిగిరి బీజేపీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ ప్రసన్న పర్యటించారు. స్థానికులతో మా ట్లాడి వారికి ధైర్యం చెప్పాడు. వరదనీటి స మస్య పరిష్కారానికి ప్రభుత్వం పాటుపడాల ని కోరారు. దీన్‌దయాళ్‌నగర్‌లోని వరదనీటి ప్ర భా వం ఉన్న ప్రాంతంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బ ద్దం పరుశురాంరెడ్డి, వార్డు సభ్యుడు నగేష్ పర్యటించారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని

అధికారికంగా నిర్వహించాలి'



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నేరేడ్‌మెట్ : రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17వ తేదిన తెలంగాణ విమోచన దినోత్సంగా అధికారికంగా నిర్వహించేలా ప్రకటించాలని మల్కాజిగిరి బీజేపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఎస్ శ్రీనివాస్ ముదిరాజ్ నాయకత్వంలో బీజేపి నాయకులు తహసీల్దారు యండి అశ్ఫాక్ అహ్మద్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి కాకముందు సెప్టెంబరు 17వ తేదిని తెలంగాణ విమోచన దినోత్సవం కావాలని చెప్పినారన్నారు. అధికారంలోకి వచ్చాక ఆఊసే ఎత్తడంలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర ఎక్స్ సర్వీస్‌మెన్ సెల్ కోకన్వీనర్ గోపు రమణారెడ్డి, రాష్ట్ర, జిల్లా, స్థానిక బీజేపి నాయకులు ఆర్‌కె శ్రీనివాస్, డిఎన్ వెంకటేష్, ఆనంద్, భానుప్రకాష్, వెంకటేష్, రాజ్యలక్ష్మీ, ధనలక్ష్మీ, రవి యాదవ్, జనార్ధన్‌ఠాకూర్, ధనరాజ్, శివప్రకాష్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్వాల్‌లో ముగిసిన ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్




బహుమతులను అందిస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్

అల్వాల్: స్కూల్ గేమ్ ఫెడరేషన్ టోర్నమెంట్‌లో వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో అల్వాల్, మల్కాజిగిరి ప్రాంతాలకు చెందిన 32 పాఠశాల విద్యార్థులు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడల్లో పాల్గొని విద్యార్థులు దాగి ఉన్నక్రీడలను వెలికి తీయడానికి ప్రతియేటా ఎస్‌జీఎఫ్ ఈ ఆటల పోటీలను నిర్వహిస్తుంది. విజేతలను జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేస్తారు.ఈ కార్యక్రమానికి అల్వాల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్‌జీఎఫ్ ఇన్‌చార్జి డి.ప్రభాకర్, సుప్రీయారెడ్డి, నాగరాజుగౌడ్, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా

అల్వాల్: చెత్త తరలించే లారీలో మట్టి వినాయకులను తరలించడం దారుణమని బీజేపీ ఆధ్వర్యంలో అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పవిత్రంగా పూజలను నిర్వహించే వినాయక విగ్రహాలను చెత్త తరలించే లారీల్లో తీసుకువచ్చి ప్రజలకు పంపిణీ చేయడం ఎంత వరకు సబమని మేడ్చల్ జిల్లా బీజేపీ కోశాధికారి రావిపల్లి రాజసింహారెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణాన్ని కాపాడలని పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడం అభినందనీయమైనప్పటికీ జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా ఒక వర్గానికి చెందిన ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా చెత్త లారీల్లో గణనాథులను తరలించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో శ్రీశైలం, అనిల్‌రాజ్, సందీప్, భాస్కర్ తదితరులు ఉన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

వైభవంగా వినాయకచవితి వేడుకలు

మల్కాజిగిరి: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు కాలనీలు, వివిధ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలోనూ చవితి వేడుకలు అంగరంగ వైభవంగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. వినాయక చవితిని పురస్కరించుకుని వీధి వీధిన గణేశులను నెలకొల్పి పూజలు నిర్వహించారు. అనేక ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

ఆకట్టుకుంటున్న భారీ గణేశుడు

మల్కాజిగిరిలోని గాంధీపార్కులో అమ్మ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకుడు ముద్దాపురం చెన్నయ్యగౌడ్ ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాడు. ఈ సంవత్సరం తలపాగా (పగిడీ) వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 18 అడుగుల భారీ వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. మారుతీనగర్‌లోని ఆదిత్యసదన్ అపార్టుమెంట్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి రూపంలో ఉన్న వినాయకుడిని ప్రతిష్ఠించారు. పలు ప్రాంతాల్లోనూ అపార్టుమెంట్లలోనూ వినాయకులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు.



నేరేడ్‌మెట్‌లో..

నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్‌లలో చవితి పర్వదిన్నాన్ని భక్తులు ఘనంగా జరుపుకొన్నారు. ఉదయాన్నే ఈ డివిజన్లలోని వినాయక దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఇళ్లల్లోకి తెచ్చుకొన్న వారు ఉదయాన్నే సాంప్రదాయ పద్దతిలో పూజలు చేసి వినాయకవ్రత కథను చదివి వినిపించారు. నేరేడ్‌మెట్, వినాయకనగర్ కార్పొరేటర్ కె శ్రీదేవి, బద్దం పుష్పలతారెడ్డి వినాయకుడి పూజలలో పాల్గొన్నారు. డివిజన్ ప్రజలకు చవితి శుభాకాంక్షలు తెలిపారు.



అల్వాల్ కొలువైన గణేషుడు

కొలువుదీరిన గణనాథులు

అల్వాల్: జై బోలో గణేష్ మహరాజ్ కీ జై అనే నినాదంతో అల్వాల్ ప్రాంతాలలోని వీధులన్నీ మార్మోగాయి. కాలనీలు, బస్తీలలో మండపాలలో కొలువుదీరిన గణనాథులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అల్వాల్, మచ్చబొల్లారం, టెంపుల్‌అల్వాల్, గోల్నాక అల్వాల్, ఓల్డ్ అల్వాల్, హెచ్‌ఎంటీకాలనీ, మంజీరా కాలనీ, భూపతిరావునగర్ తదితర ప్రాంతాలలో నెలకొల్పిన గణనాథులకు రాజకీయ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆమె కోసం.. 181

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్): వేధింపులకు గురవుతున్న మహిళలు, యువతులు, విద్యార్థినులకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటోంది. వేధింపులతో మనసిక వేదనకు గురవుతున్న ఆడబిడ్డలకు అభయం ఇచ్చేందుకు 181 టోల్ ఫ్రీ నెంబర్‌ను అమల్లోకి తీసుకువచ్చింది. పోకిరీలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా, పనిచేసే చోట లైంగిక వేధింపులకు గురిచేసినా, భర్త, అత్త మామలు, ఆడ పడుచులు అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేసినా, వెంటనే 181 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి చెప్తే వేధింపు రాయుళ్ల భరతం పడతారు. వివిధ రూపాల్లో వేధింపులకు గురయ్యే మహిళల కోసం ప్రభుత్వం ఈ హెల్ప్‌లైన్ నెంబర్ ఏర్పాటు చేసింది. 181 నెంబర్ ఎప్పటికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంది. ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే హెల్ప్‌లైన్ నిర్వాహకులు ఫిర్యాదు లేదా సమస్యకు పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటారు. అవసరమైతే నిపుణులతో కౌన్సెలింగ్ కూడా ఇప్పిస్తారు. 181 టోల్ ఫ్రీ నెంబర్ గత శనివారం నుంచి అమల్లోకి వచ్చింది. 108 ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్‌ను నిర్వహిస్తున్న జీవీకే - ఈఎంఆర్ఐ 181 టోల్ ఫ్రీ నెంబర్ నిర్వహణ బాధ్యతలను కూడా ఇదే సంస్థ నిర్వహిస్తోంది.

● అమల్లోకి వచ్చిన టోల్‌ఫ్రీ నెంబర్
● జీవీకే, ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో నిర్వాహణ



భద్రత కల్పించేందుకే..

గృహహింస, భర్త, అత్తమామ, ఆడ పడుచులు, మరుదుల చిత్రహింసలు, హింస, అధిక కట్నం వేధింపులు, ఎన్ఆర్ఐ వివాహ బాధితులు, ఆస్తి తగాదాలు, లైంగిక వేధింపులు, కళాశాలలు, విద్యా సంస్థల్లో ఈవ్ టీజింగ్‌కు గురైన మహిళలు, యువతులు, విద్యార్థినులు ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారు. కుటుంబ సభ్యుల నిరాదరణకు గురైన వయో వృద్ధ మహిళలు కూడా ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేసి తగిన సహాయం పొందడానికి అవకాశం ఉంటుంది. ఈ టోల్‌ఫ్రీ నెంబర్ నిరంతరాయంగా పనిచేస్తుంది. కాల్ చేస్తే మహిళల సమస్యలు పరిష్కరించడంతో పాటు అవసరమైతే రహస్యంగా కౌన్సెలింగ్ కూడా నిర్వహిస్తారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో లైంగిక వేధింపులపై పోలీసులు, షీ బృందాలు అవసరమైన చర్యలు తీసుకుంటారు. ఉద్యోగ స్థలాలు, పనిచేసే ప్రాంతాల్లో లైంగిక వేధింపులు, హింస నివారణకు జిల్లా స్థాయిలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ, స్థానిక ఫిర్యాదుల కమిటీలను నియమిస్తారు. మానసిక వాక్యులత, మనోవేదనతో బాధపడుతున్న వారికి నిపుణులతో కౌన్సెలింగ్ ఇప్పించనున్నారు. మహిళలు, యువతులు, విద్యార్థినులకు మరింత భద్రత కల్పించేందుకే ప్రభుత్వం 181 టోల్ ఫ్రీ నెంబర్ ప్రారంభించింది. ఆపద సమయంలో కూడా టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి భద్రత పొంద వచ్చు. టోల్‌ఫ్రీ నెంబర్‌కు వచ్చే ఫిర్యాదులను గోప్యంగా ఉంచుతారు. వేధింపులకు గురయ్యే వారు 181 నెంబర్‌కు కాల్ చేస్తే తగిన భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటారు.

విద్యార్థుల ఆధార్ నమోదుకు 4 రోజులే..

● 31 వరకు డెడ్‌లైన్ విధించిన విద్యాశాఖ ● జిల్లాలో ఇప్పటికీ 76.5 శాతం నమోదు
● ఇంకా 23.5 శాతం ఫీడింగ్ చేయాలి ● 100 శాతం పూర్తి చేయకపోతే చర్యలు

వికారాబాద్(ఫీచర్స్): జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసేందుకు విద్యాశాఖ ఈ నెల 31వ తేదీని డెడ్‌లైన్‌గా విధించింది. 100 శాతం ఆధార్ నమోదుకు ముందుగా ప్రకటించిన గడువు ఈ నెల 10తోనే ముగిసినప్పటికీ విద్యాశాఖ అధికారులు దానిని 20వ తేదీ వరకు పొడిగిస్తూ మరోమారు అవకాశం కల్పించారు. అయితే అప్పటికీ 100 శాతం ఆధార్ నమోదు కాకపోవడంతో విద్యా శాఖ ఉన్నతాధికారుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ తాజాగా గురువారం సాయంత్రం డీఈవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తి చేయని పాఠశాలలకు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.

జిల్లాలో 76.5 శాతమే నమోదు

వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు అన్ని యాజమాన్యాలు కలిపి యూ-డైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్)కోడ్ కలిగిన పాఠశాలలు 1279 ఉన్నాయి. యూ-డైస్ లెక్కల ప్రకారం ఆయా పాఠశాలల్లో మొత్తం 1,54, 577 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే చైల్డ్ ఇన్ఫోలో మాత్రం 1,41,370 మంది విద్యార్థుల వివరాలు మాత్రమే నమోదయ్యాయి. ఇప్పటివరకు వీరిలో 1,18,280 మంది ఆధార్ నంబర్లు మాత్రమే(76.5 శాతం) చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేయబడ్డాయి. ఈ నెల 31వ తేదీలోగా మిగిలిన 23.5 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ఇన్ఫోతో అనుసంధానం చేయాల్సి ఉంది.

పథకాల అమలు పకడ్బందీగా ఉండేందుకే

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకతతో వ్యవహరించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచార నమోదుకు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్య పుస్తకాలు, 2 జతల యూనిఫారాల పంపిణీ వంటి పథకాల అమలులో బోగస్‌లను ఏరి



వేసి అనవసర వ్యయాన్ని తగ్గించడం ద్వారా నిధుల దుర్వినియోగాన్ని ఆపడానికి నడుం బిగించింది. ఇందులో భాగంగానే చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల ఆధార్ నంబర్లను జతచేయాలని ఆదేశించింది. అయితే ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడంలో పలు ప్రైవేటు పాఠశాలలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. విద్యార్థుల సంఖ్యను సరిగ్గా చూపిస్తే ఎక్కడ తమ పాఠశాలలు మూతపడతాయోనన్న భయంతో చాలా పాఠశాలలు విద్యా శాఖ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నాయి. అందుకే విద్యా శాఖ తాజాగా ఈ నెల 31వ తేదీని డెడ్‌లైన్‌గా విధించారు.

'18ఏళ్లు నిండిన వారికి చీరలివ్వాలి'

● హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలి
● కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ దివ్యదేవరాజన్ అధికారులు

వికారాబాద్ అర్బన్: సెప్టెంబర్ 20 నుంచి 27 వరకు జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ.సింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి బతుకమ్మ చీరల పంపిణీ, హరితహారంపై ఆయా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సింగ్ మాట్లాడుతూ, బతుకమ్మ చీరలను గ్రామాల వారిగా గోడౌన్లు, మార్కెట్ యార్డులు, పాఠశాలలో నిల్వ ఉంచుకోవాలన్నారు. బతుకమ్మ చీరలను రేషన్ షాపుల లీస్టు ప్రకారం పంపిణీ చేయాలని రేషన్ కార్డులో వయస్సు నిర్ధారణ లేనపుడు ఆధార్‌కార్డు గానీని, ఎస్ఎస్‌సీ సర్టిఫికేట్‌ను పరిగణలోనికి తీసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పేద మహిళలకు చీరల పంపిణీ జరగాలని అన్నారు. చీరల పంపిణీకి ముందుగానే రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని తెలిపారు. అవసరమైతే పోలీసుల సహకారం తీసుకోవాలని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ కాబట్టి అన్ని వర్గాల పేద మహిళలకు చీరల పంపిణీ సమర్థవంతంగా జరగాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఈపాస్ మిషన్లు వచ్చినందున రేషన్‌కార్డుల పూర్తి వివరాలు అందుబాటులో లేనివారిని ఎలా గుర్తించాలని సీఎస్‌ను అడగగా, అందుకు బదులుగా ఎదైన గుర్తింపు కార్డును తీసుకుని ఇవ్వవచ్చని తెలిపారు. ప్రతి చీరకు లబ్ధిదారుల నుంచి రశీదు తీసుకుని, గ్రామాలలో చీరల పంపిణీకి పర్యవేక్షణ కమిటీలను నియమించాలన్నారు. హరితహారంలో భాగంగా నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పి సింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖకు నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరగా అధిగమించాలని ఆయన అన్నారు. నీటి పారుదల శాఖ, ఎక్సైజ్‌శాఖ లక్ష్యాలను అధిగమించేందుకు ఈత చెట్లు, ఖజురచెట్లను అడవులలో, చెరువుగట్ల వెంబడి నాటించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు డీఆర్‌డీవో జాన్సన్, డీఎస్‌వో పద్మజ, డీఆర్‌వో సంధ్యారాణి, జిల్లా అడిట్ అధికారి ప్రబాకర్, మార్కెటింగ్ ఏడీ ఛాయదేవి, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడి పాల్గొన్నారు.

ఏకదంతా.. నమోస్తుతే..

తాండూరు: జిల్లా ప్రజలు వినాయక చవితిని శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. కాలనీలు, వాడలు అనే తేడా లేకుండా వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. అందంగా ముస్తాబు చేసిన మంటపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని సాయంత్రం వేళల్లో వివిధ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక చవితి రోజు ప్రారంభమైన గణేష్ నవరాత్రోత్సవాలు అనంత చతుర్ధశి వరకు కొనసాగనున్నాయి. ఇదిలా ఉంటే, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను ప్రతిష్టించాలన్న పిలుపు మేరకు ఎక్కువ సంఖ్యలో మట్టి వినాయకులను ఏర్పాటు చేశారు.

'కార్మికుల జీవితాలతో ఆడుకోవద్దు'



గని కార్మికుల సమస్యలు వింటున్న రమేష్

బషీరాబాద్: నాపరాళ్ల వృత్తినే నమ్ముకుని బతుకీడుస్తున్న గని కార్మికుల కడుపుపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని, కార్మికులతో కలిసి బతుకు పోరాటానికి సిద్ధమవుతామని కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎం.రమేష్ హెచ్చరించారు. శనివారం బషీరాబాద్ మండల కేంద్రంలోని అతని నివాసంలో గని కార్మికులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు సమస్యలపై ఏకరువు పెట్టారు. ప్రభుత్వం ఓ పక్క కుల వృత్తులను ప్రోత్సహిస్తూ మరోపక్క పొట్టకొట్టే ప్రయత్నం చేస్తుందని, గని కార్మికులు ఆగ్రహం వెళ్లగక్కారు. అనంతరం ఎం.రమేష్ మాట్లాడుతూ గనుల్లో అక్రమ తవ్వకాలు చేపడుతున్నారని అధికారులు దాడులు జరిపి కట్టింగ్ మిషన్లు సీజ్ చేయడంపై కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. గనుల లీజు కోసం ఎందరో దరఖాస్తులు చేసుకున్నా కాలయాపన చేస్తూ ఎన్‌వోసీ, అనుమతులు ఇవ్వకుండా కార్మికులపై ఒక్కసారిగా విరుచుకుపడి ఉపాధిని దెబ్బతీయడం తగదన్నారు. ప్రస్తుతం ఉన్న కార్మికులకు వేరొక పనిరాక బతికే దారిలేక గనుల్లో అక్కడక్కడ మిగిలిపోయిన రాళ్లను తవ్వి ఉపాధి పొందుతున్నారన్నారు. అధికారుల దాడులతో గడిచిన వారం రోజులుగా గనులు మూతబడి కూటికోసం అల్లాడే పరిస్థితి దాపురించిందన్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి గని కార్మికుల విషయంపై పట్టించుకుని రెండు రోజులుగా సమస్య పరిష్కరించకుంటే గని కార్మికులకు తాండూరులోని ఇంటిని ముట్టడించి ఆందోళన చేపడతామన్నారు. ఈ సమావేశంలో నవాంద్గి పీఏసీఎస్ వైస్ చైర్మన్ రామునాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోహిత్, సీనియర్ నాయకులు ఎం.నరేష్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటేష్, కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి రాజరత్నం, నాయకులు యాహియాఖాన్, మోహన్‌రెడ్డి, వడ్డె శ్రీను, గోపాల్‌రెడ్డి, సాయిల్‌గౌడ్, మునీర్, వార్డు సభ్యుడు రాము పాల్గొన్నారు.

జిల్లాలో కురిసిన భారీ వర్షం

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్): వికారాబాద్ జిల్లాలో శుక్రవారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. జిల్లాలో అత్యధికంగా మోమిన్‌పేటలో 7.20 సెం.మీ. వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా బొంరాస్‌పేట్‌లో 7.0 మి.మీ. వర్షపాతం నమోదైంది. మర్పల్లి మండలంలో 2.44 సెంటీమీటర్లు,నవాబుపేటలో 2.20 సెం.మీ., వికారాబాద్‌లో 2.94 సెం.మీ., పూడూరులో 3.78 సెం.మీ., పరిగిలో 8.6 మి.మీ., కులకచర్లలో 2.64 సెం.మీ., దోమలో 2.28 సెం.మీ., ధారూరులో 3.24 సెం.మీ., కోట్‌పల్లిలో 2.26 సెం.మీ., బంట్వారంలో 2.30 సెం.మీ., పెద్దేముల్‌లో 2.24 సెం.మీ., తాండూరులో 2.54 సెం.మీ., బషీరాబాద్‌లో 2.30 సెం.మీ., యాలాల్‌లో 2.12 సెం.మీ., కొడంగల్‌లో 1.36 సెం.మీ., దౌల్తాబాద్‌లో 2.92 సెం.మీ. వర్షపాతం నమోదైంది. కురిసిన ఈ వర్షం పంటలకు కొంత ఊరటనిచ్చింది.

వికారాబాద్‌లో..

వికారాబాద్ రూరల్: వికారాబాద్‌లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. శుక్రవారం సాయంత్రం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో రోడ్లపై నుంచి వరద నీరు ప్రవహించింది. వర్షం నీటితో వికారాబాద్ పట్టణంలోని రోడ్లన్నీ బురదమయంగా మారాయి. ఈ వర్షానికి చెరువులకు, కుంటలకు జలకళ చేకూరింది.

ధారూరులో..

ధారూరు: ధారూరు మండలంలో శుక్రవారం రాత్రి వర్షం కురిసింది. మండల వ్యాప్తంగా 32.4మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షం వల్ల పత్తి, మొక్కజొన్న, కంది పంటలకు ప్రయోజనం కలిగింది.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

శామీర్‌పేట : గణేష్ నిమజ్జనాలకు చెరువుల్లో ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా ఏర్పాట్లను చేయాలని నీటిపారుదలశాఖ ఇన్‌చార్జ్ డీఈఈ మంజుల సూచించారు. శామీర్‌పేట పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనాలకు అధికారులు చేస్తున్న ఏర్పాట్లను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ నిమజ్జన సమయాల్లో చెరువుల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. రాత్రి సమయాల్లో విద్యుత్ దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్, రెవెన్యూ అధికారులు, సాగు నీటి శాఖ అధికారులు పాల్గొన్నారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

- భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు
- విద్యుత్ దీపాలతో మండపాల అలంకరణ
- భజనలు, సంకీర్తనల మధ్య ప్రత్యేక పూజలు

శామీర్‌పేట రూరల్: శామీర్‌పేట మండలంలోని పలు గ్రామాల్లో వినాయకచవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బారీ ఎత్తున వినాయక ప్రతిమలను యువకులు, గ్రామస్థులు భజనలతో, ఆటపాటలతో ఊరేగింపుగా తీసుకవచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో భక్తి శ్రద్ధలతో ప్రతిష్ఠించారు వినాయకుడికి గ్రామాల్లో భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ఇష్టమైన ఉండ్రాళ్లు, పాయసం, లడ్డూలను నైవేద్యంగా సమర్పించారు. మూడుచింతలపల్లిలో గ్రామస్థులు తీర్మాణం చేసిన విదంగా ఒక వినాయకుడినే గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ పద్మాలక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ మురలీగౌడ్, గ్రామ పెద్దలు కామిడి మదుసూదన్‌రెడ్డి, గ్రామంలోని పలు యువజన సంఘాల యువకులు సమ ష్టిగా కృషి చేసి ఒక వినాయకుడినే ప్రతిష్టించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మాపూర్ గ్రామంలో సర్పంచ్ శ్యామల పలు వీదుల్లో ప్రతిష్ఠించిన వినాయకుడి పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఆద్రాస్‌పల్లి గ్రామంలో సర్పంచ్ పత్తి యాదగిరి హనుమాన్ ఆలయం ముందు పెట్టిన వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. కొల్తూర్ గ్రామ సర్పంచ్ రాణిమల్లేష్ గౌడ్ గ్రామంలో పెట్టిన వినాయకుడికి భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. పూజా కార్యక్రవవాఆల్లో వార్డు సభ్యుడు పొన్న క్రిష్ణ, మాజీ సర్పంచ్ బాల్‌రాజ్, జాం రవి, పాల రాములు, భూపాల్‌రెడ్డి, సదానందం, తదితరులు పాల్గొన్నారు.



మూడుచింతలపల్లిలో వినాయకుడి పూజలో పాల్గొన్న గ్రామ పెద్దలు, యువకులు

మట్టి వినాయకుల పంపిణీ

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తుర్కపల్లి, కొల్తూర్ గ్రామాల్లో దాదాపుగా 1500 మట్టి విగ్రహలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ చావ సత్యానారయణ మాట్లాడుతూ వాతవరణాన్ని కలుషితం చేస్తున్న రంగుల వినాయకులకు స్వస్తి చెప్పాలని, కాలుష్య నివారణకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కంపని సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్ : మేడ్చల్‌లో శుక్రవారం వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా తయారు చేసిన మండపాల్లో గణనాథుడు కొలువుతీరిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా, పెద్దా తేడా లేకుండా ఉత్సాహంగా మండపాల ఏర్పాట్లలో పాల్గొన్నారు. మేడ్చల్ పట్టణంలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణనాథుడు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనం ఇస్తున్నాడు. ఆకర్శణియమైన రూపాల్లో కొలువుతీరిన గణనాథుడిని దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. మేడ్చల్ పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో లక్కీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడు అందరిని ఆకట్టుకుంటున్నాడు. ఎస్‌ఐ గణేష్, ఎర్ర విజయ రావు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో...

శామీర్‌పేట : శామీర్‌పేట మండలంలో శుక్రవారం వినాయకచవితి సందర్భంగా మండల ప్రజలు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ఘనంగా పూజలను నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులు, ప్రజాప్రతినిధులు వినాయక విగ్రహాలను ఎంతో ఉత్సాహంగా ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



దేవరయాంజల్ గ్రామంలో గణేష్ ఉత్సవాల్లో సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, హనుమాన్ యూత్ నాయకులు



అలియాబాద్ గ్రామంలో వినాయకుడిని దర్శించుకుంటున్న టీఆర్ఎస్ నాయకులు

ప్రతి ఒక్కరూ

మొక్కలను నాటి సంరక్షించాలి



పండ్ల మొక్కలు అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

శామీర్‌పేట : ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద పండ్ల మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ వాణి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం బొమ్మరాశిపేట గ్రామంలో సర్పంచ్ గ్రామ ప్రజలకు పళ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అందజేసే మొక్కలను గ్రామస్థులందరు తీసుకెళ్లి ఇళ్ల వద్ద నాటాలని సూచించారు. మొక్కలతోనే వాతావరణ కాలుష్య సమతుల్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రమ్మ, వార్డు సభ్యులు వెంకటమ్మ, నాగభూషణం, లక్ష్మీ, రవి తదితరులు పాల్గొన్నారు.

•మేడ్చల్‌లో వర్షం...



మేడ్చల్ రూరల్ : మేడ్చల్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. అల్పపీడనం ప్రభావంతో మేడ్చల్‌లో రెండు రోజులుగా ముసుర్లతో పాటు శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షంతో రోడ్లన్ని జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి మట్టి రోడ్లు బురదమయంగా మారాయి. డ్రైనేజీలు పొంగిపొర్లాయి. రోజంతా కూడా చిరు జల్లులు కురుస్తూనే ఉండటంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేకపోయారు. చెరువులు, కుంటల్లోకి పెద్దగా నీరు చేరనప్పటికీ వరి, మొక్కజొన్న పంటలకు ఈ వర్షం ఉపయోగకరంగా ఉంటుందని రైతులు తెలుపుతున్నారు.

70 ఏళ్లుగా సాగు చేస్తున్న భూములను దళితులకే ఇవ్వాలి

తహసీల్దార్‌కు మొర పెట్టుకున్న తూంకుంట దళితులు

శామీర్‌పేట : మేము 70 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనాదారంగా పంటలను పండించుకుంటు బతుకుతున్న ప్రభుత్వ భూమిని దళితులకే ఇవ్వడం న్యాయమని బాదిత దళితులు శనివారం తహశిల్దార్‌కు మొరపెట్టుకున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట పరిధిలోని సర్వే నంబర్లు 132/1, 132/2లలోని దాదాపు 12 ఎకరాల ప్రభుత్వ భూమిని తూంకుంటకు చెందిన 12 కుటుంబాల దళితులు సాగు చేసుకుంటున్నందున డబుల్ బెడ్ రూంకు కేటాయించవద్దని బాధిత దళితులు కత్తి యాదగిరి, సత్యనారాయణ, శివయ్య, వెంకటయ్య, చిత్తమ్మ, పెంటయ్య, వినోద్‌కుమార్, ప్రవీణ్ తదితరులు తహశీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రంను అందజేశారు. 1944 నుంచి తాము ప్రభుత్వ భూమిని వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నామని వివరించారు. అట్టి ప్రభుత్వ భూమిని నేడు రెవెన్యూ అధికారులు డబుల్ బెడ్ రూంలకు కేటాయించడానికి చర్యలు తీసుకోవడం దారుణమని వారు వాపోయారు. ఈ భూమి చెరువు పక్కనే ఉన్నందున డబుల్ బెడ్ రూంలకు అనుకూలంగా లేనప్పటికీ ప్రభుత్వం కేటాయించడానికి చర్యలు తీసుకోవడం సమంజసం కాదని వారు తెలిపారు. దళితులు సాగుచేస్తున్న ఈ భూమిని వారికే కేటాయించాలని ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్ తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

ఘనంగా మదర్‌థెరిస్సా 117వ జయంతి

మేడ్చల్ : సంఘ సేవకురాలు మదర్‌థెరిస్సా 117వ జయంతిని శనివారం మేడ్చల్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గౌడవెల్లి గ్రామ పరిధి జ్ఞానాపూర్ పరిధిలో గల మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎ.జగన్‌రెడ్డి, సురేందర్‌ముదిరాజ్, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, చర్చి ఫాదర్ అంథోని, గ్రామస్తులు జాన్, జశ్వంతమ్మ, మత్తాస్‌రెడ్డి, అప్పల కృష్ణ, సింహాల, సారమ్మ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి రాగజ్యోతి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు.



గౌడవెల్లి జ్ఞానాపూర్‌లో మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

జిల్లాలో భారీ వర్షం

జలమయమైన కాలనీలు

రోడ్లపై నిలిచిన నీరు.. అవస్థలు పడ్డ వాహనదారులు



నీట మునిగిన కూకట్‌పల్లి జెఎన్ఎన్ఆర్ఎం కాలనీలో పర్యటించిన కలెక్టర్

కీసర రూరల్ : అల్పపీడన ప్రభావంతో జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. భారీ వర్షాలతో జనజీవనం స్థంభించింది. జిల్లా వ్యాప్తంగా దాదాపు నాలుగుగంటలపాటు ఎడతెరిపిలేకుండా వర్షం రావడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లపై నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది. జిల్లాలోని మేడ్చల్, ఘట్‌కేసర్, కుషాయిగూడ, కాప్రా పాంర్రతాల్లో మోకాళ్లలోతు నీరు చేరడంతో పలు వాహనాల్లోని నీరు చేరడంతో ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. జిల్లాలో శుక్రవారం ఉదయం నుండి శనివారం ఉదయం వరకు 6సెంటీమీటర్లకు పైగా వర్షం పాతం నమోదైంది. జిల్లాలోని బాల్‌నగర్, కూకట్‌పల్లి మండలాల్లో 162.4 మి.మీ., కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లిలో 118.4 మి.మీ., మేడ్చల్‌లో 32.4 మి.మీ., శామీర్‌పేటలో 52.4 మి.మీ., మల్కాజ్‌గిరి, అల్వాల్‌లో 102.0 మి.మీ., కీసర, కాప్రా, 60.6 మి.మీ., ఘట్‌కేసర్, మేడిపల్లిలో 46.2 మి.మీ., ఉప్పల్‌లో 72.0 మి.మీ. వర్షపాతం నమోదైంది. జిల్లాలోని ఘట్‌కేసర్, కీసర, శామీర్‌పేట, మేడ్చల్, కుత్బుల్లాపూర్ మండలాల్లో భారీ వర్షం కురిసింది. ఈ వర్షాలకు పలు కాలనీల్లోకి వరద నీరు వచ్చి చేరింది. కాలనీలన్నీ నీటితో నిండి చెరువులను తలపించాయి. పలు గ్రామాల్లో ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వర్షాల రాకకోసం ఇబ్బందులు పడుతున్న రైతన్నలకు ఊరటనిచ్చాయి. రెండురోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వరితో పాటు పలు ఆరుతడి పంటలకు జీవం పోసినట్టయింది. వానల్లేకపోవడంతో పంటలు ఏపుగా పెరగలేకపోతున్నాయి. ఈ వర్షాలతో పంటలు ఏపుగా పెరిగి పూత పట్టే అవకాశం ఉంటుందని పలువురు రైతులు తెలిపారు. చెరువులు, కుంటల్లోకి నీరు చేరకున్నప్పటికీ, పంటలు ఎండిపోకుండా మేలు జరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాలు కురుస్తున్నందున కంట్రోల్ రూంల ఏర్పాటు
- జగన్‌గూడలో దెబ్బతిన్న ఇంటి యజమానులకు విపత్తు నివారణ కింద ఆర్థిక సహాయం
- ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు
- సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎంవీ రెడ్డి

కీసర రూరల్ : జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి అధేశించారు. శనివారం తన ఛాంబర్‌లో వర్షాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశమున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. సమస్యలు ఏర్పడిన పక్షంలో కంట్రోల్‌రూంలకు సమాచారాన్ని అందించాని సూచించారు. కలెక్టరేట్- 040-29700826, డీపీఓ కార్యాలయంలో- 040-29700835, వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంలో- 040-29700830, విద్యుత్ శాఖ కార్యాలయంలో 040- 23433311, 9491039018 ఫోన్ నంబర్లకు సమస్యలపై సంప్రదించాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలే అవకాశమున్నందున వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుత్బుల్లాపూర్, ఉప్పల్, బాలానగర్, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో వర్షాలు అధికంగా కురుస్తున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు విద్యుత్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కూకట్‌పల్లిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీకి చెందిన 40 ఇళ్ళు ముంపుకు గురయ్యా యని తెలిపారు. బాధితులకు అల్పాహారం, భోజనం అందిచామని తెలిపారు. శామీర్‌పేట మండలం జగన్‌గూడ గ్రామంలో రెండు ఇళ్లు పూర్తిగా, నాలుగు ఇళ్లు పాక్షికంగా, ఉప్పల్ గాంధీనగర్‌లో ఒక ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. జగన్‌గూడలో దెబ్బతిన్న ఇంటి యజమానులకు 24గంటల్లో విపత్తు నివారణ కింద ఆర్థిక సహాయం అందించాలని ఆర్‌డీఓకు సూచించారు. డీఆర్‌ఓ సురేందర్‌రావు, ఆర్‌డీఓలు హనుమంత్‌రెడ్డి, మధుసూధన్, డీపీఓ సురేష్‌మోహన్, డీఎంఅండ్‌హెచ్‌ఓ దాస్యానాయక్, సీపీఓ సౌమ్య, వ్యవసాయశాఖ, హార్టికల్చర్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మరో 4 రోజులే..

- ఆన్‌లైన్‌లో విద్యార్థుల సమగ్ర సమాచారం

- నెలాఖరులోగా ప్రక్రియ పూర్తిచేయాలని అధికారుల ఆదేశాలు
- హెచ్‌ఎంలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన విద్యాశాఖ
- గడువులోగా ఇవ్వని పాఠశాలల గుర్తింపు రద్దు
- విద్యాశాఖ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశం
- మధ్యాహ్న భోజన పథకానికి ఆధార్ లింకు
- జిల్లాలో పూర్తి కావస్తున్న ఆధార్‌తో అనుసంధాన ప్రక్రియ

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతోన్న విద్యార్థులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్ లైన్‌లో పొందు పరుస్తున్నారు. ఆధార్ అనుసంధానం చేయడంతో విద్యార్థి పూర్తి సమాచారాన్ని తెలుసు కోవచ్చు. పాఠశాలల్లో విద్యార్థుల పేర్లు రెండుచోట్ల నమోదయ్యే అవకాశం ఉండదు. విద్యార్థి ఏ పాఠశాల లో చదువుతున్నాడో తెలిసిపోతుంది. విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్పులతో పాటు, వసతిగృహాల విద్యార్థు లకు ఇచ్చే కాస్మోటిక్ చార్జీలు వంటి ఆన్‌లైన్‌లో వారి ఖాతాల్లోనే జమచేస్తారు. మధ్యాహ్న భోజనం పథకానికి ఆధార్ అనుసంధానం చేస్తున్నారు. విద్యార్థు ల సమగ్ర వివరాలు ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. విద్యార్థుల వివరాలను ఎక్కడి నుంచైనా తెలుసుకోవచ్చు. ఆధార్ తో అనుసంధానం చేస్తున్నందున అవకతవకలకు తావుండదు. గతేడాది నుంచి మండలాల వారీగా విద్యార్థులకు సంబంధించిన సమగ్ర వివరాలను విద్యాశాఖ సేకరిస్తుంది. 2017-18విద్యా సంవత్సరం మార్చి నెలాఖరు నుంచి ఆరంభమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోకి కొత్తగా విద్యార్థులు ప్రవేశాలు పొందారు. జూన్ నెలలో పెద్ద మొత్తంలో విద్యార్థులు ప్రవేశాలు పొందుతుంటారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలల్లో చేరిన విద్యార్థుల వివరాలను ఆగస్టు 31లో ఆన్‌లైన్ నమోదు చేయాలని విద్యాశాఖ ఉన్నతాధి కారులు ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపా ళ్లతో విద్యాశాఖ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ నెలాఖరులోగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ప్రతీ విద్యార్థికి సంబంధించిన పూర్తి వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గడువులోగా విద్యార్థుల వివరాలు ఇవ్వని పక్షంలో పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆధార్‌ను అనుసంధానం చేయని ప్రధానో పాధ్యాయులపై చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందించేందుకు వీలుండదని డీఈఓ ఉషారాణి ఆదేశించారు. విద్యా ర్థుల ఆధార్‌ను అనుసంధానం చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు విద్యనభ్యసిస్తు న్నారు? ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతమంది ఉన్నారు? అన్న సమగ్ర సమాచారాన్ని తెలుసుకునేందుకు వీలుంటుంది. అదేవిధంగా ప్రభుత్వం నుంచి అందుతున్న వివిధ సంక్షేమ పథకాలను పర్యవేక్షిం చడంతో పాటు పాఠశాలల స్థాయిలో చోటుచేసుకునే అక్రమాలకు కూడా అడ్డుకట్ట వేయనున్నారు. ప్రతి మండల విద్యాధికారి ఎంఐఎస్ కోర్డినేటర్ల ద్వారా వెంటనే విద్యార్థులకు వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే జిల్లాలో మొత్తం ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలతో పాటు గుర్తింపు పొందిన వివిధ ప్రైవేట్ యాజమన్యాలకు చెందిన పాఠశాలల్లోని విద్యార్థుల వివరాలను సేకరించారు. ఇంకా ఏమైనా మిగిలి ఉన్నట్టయితే వెంటనే పొందుపరుచాలని ఆదేశించింది. మేడ్చల్- మల్కాజ్‌గిరిజిల్లాలో మొత్తం 511 ప్రభుత్వ పాఠశాల లు ఉన్నాయి. వీటిలో దాదాపు 84,320మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో 381 ప్రాథమిక పాఠశాలల్లో 39,221మంది విద్యార్థులు, 27ప్రాథమికొన్నత పాఠశాలల్లో 4563మంది,103 ఉన్నత పాఠశాలలో 40,536 మంది విద్యార్థుల వరకు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకూ పాఠ్యపుస్తకాల సమస్య కొరత రాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. మేడ్చల్‌జిల్లాలో మొత్తం 1149 పాఠశాలలు ఉన్నాయి. 4.13లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 68ఉండగా 8728 విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అదేవిధంగా ప్రాథమికొన్నత పాఠశాలలు 309 వరకు ఉన్నాయి. వీటిలో 56,737మంది విద్యార్థులు, ఉన్నత పాఠశాలలు 772 ఉన్నాయి. వీటిలో 3,47,792 వరకు చదువు కుంటున్నారు. ఇకపై ఆయా పాఠశాలల్లో ఉన్న ప్రతీ విద్యార్థి సమగ్ర వివరాలు ఆధార్‌తో అనుసంధానం కానున్నాయి. విద్యార్థులకు సంబంధించిన 35అంశాల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరు స్తున్నారు. సర్వ శిక్ష అభియాన్ అధికారులు ఇందుకు సంబంధించిన పత్రాలను పాఠశాలలకు పంపారు. అక్కడ నుంచి పూరించిన ఫారాలను మండల కేంద్రాల్లో డౌన్‌లోడ్ చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. జెడ్పీ, మండల పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే పిల్లల వివరాలను. తర్వాత ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలల్లో చదివే వారి వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ నెలాఖరులోగా ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.



సమావేశానికి హాజరైన హెచ్‌ఎంలు, (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న డీఈవో ఉషారాణి

ఆధార్‌తో అనుసంధానం


భవిష్యత్‌లో జిల్లాలో చదివే ప్రతీ విద్యార్థి వివరాలు ఆన్‌లైన్‌లో ఉంటాయి. వాటిలో ఏమైనా చేర్పులు, మార్పులు ఉన్న పక్షంలో ఎప్పటికప్పుడు సవరిస్తుంటారు. ప్రస్తుతం ఐదు, పదో తరగతి విద్యార్థులను మినహాయించి మిగతా అన్ని తరగతులు వారి వివరాలను నమోదు చేస్తారు. ఐదు, పదో తరగతుల పాఠశాలల నుంచి వెళ్లి పోనున్నందున వారిని మినహాయించారు. ఆన్‌లైన్ నమోదు చేస్తున్న వివరాల్లో... విద్యార్థి పొందే ప్రభుత్వ ప్రయోజనాలు వివరాలను కూడా నమోదు చేస్తారు. విద్యార్థి సమగ్ర వివరాలతో ఉపాధ్యాయుడు పూరించిన పత్రాలను ఈ నెలాఖరులోగా మండల కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో ఉంచాలి. ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు వీటిని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. ఈ వివరాలకు విద్యార్థి ఆధార్ యూఐడీ నెంబర్‌కు అనుసంధానం చేస్తారు.

గడువులోగా వివరాలు ఇవ్వని పాఠశాలల గుర్తింపు రద్దు : డీఈవో ఉషారాణి



ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల యాజమా న్యాలు విద్యార్థులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. ఆ నెలాఖరులోగా విద్యార్థుల ఆధార్‌తో అనుసంధాన ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థు లకు సంబంధించిన వివరాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఆగస్టు 31లోగా విద్యార్థుల వివరాలు ఇవ్వని వాటి గుర్తింపు రద్దు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో ఈ ప్రక్రియ పూర్తి కావొస్తుంది.

18 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ



వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ సింగ్, కలెక్టర్

కీసర రూరల్ : బతుకమ్మ చీరలను వచ్చేనెల 18, 19, 20 తేదీల్లో చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. శనివారం సచివాలయం నుండి బతుకమ్మ చీరల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీసింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న బతుకమ్మ చీరలను వచ్చే నెల 19, 19, 20 తేదీల్లో చేపట్టాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైగా చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండి తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్క మహిళకు అందజేయనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 15లోపు అన్ని జిల్లా కేంద్రాల్లో ఎంపిక చేసిన గోదాములకు చీరలను తరలిస్తామని, అక్కడి నుండి గ్రామాలకు 17లోగా తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో వార్డు కార్యాలయాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యాలయాల్లో పంపిణీని చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయిలో గోదాములను సిద్దం చేయాలని, పంపిణీలో గ్రామ, మండల స్థాయి సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులను సమన్వయం చేసుకోవాలన్నారు. చీరల పంపిణీపై గ్రామాల్లో ముందస్తుగానే ప్రచారం నిర్వహించాలని సూచించారు. పంపిణీ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు. చీరల పంపిణీలో అర్బన్ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్‌లు, రూరల్ ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. రేషన్‌షాపుల వారిగా చీరలను పంపిణీ చేపట్టాలని, ఆధార్‌కార్డు లేని పక్షంలో ఇతర గుర్తింపుకార్డును చూపించి చీరలను పంపిణీ చేయవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 6లక్షల తెల్లరేషన్‌కార్డుదారులు ఉన్నారని, వీరందరికి రేషన్‌షాపుల వారిగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్‌లు సహకారంతో పంపిణీ ప్రక్రియను చేపడుతామన్నారు. రేషన్ దుకాణం పరిసరాల్లో పంపిణీని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ ఎంవీ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ చీరల పంపిణీని పకడ్బంధీగా నిర్వహంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గొర్రెల పథకం ముందుకు వెళ్లేనా?

ఈ ఏడాది లక్ష్యం 20వేల యూనిట్లు ●డీడీలు తీసింది 2వేల మందే

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం అమల్లో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. ఇప్పటి వరకు గొర్రెల ఎంపిక, వాటి తరలింపు, వైద్యసదుపాయాలపై అధికారులు సమస్యలు ఎదుర్కోగా ఇపుడు తాజాగా లబ్ధిదారుల్లో అవగాహన పెంచడం సమస్యగా మారింది. సంఘాల నుంచి పేర్లు నమోదు చేసుకున్నప్పటికీ తమ వంతు వాటా కింద డీడీలు చెల్లించేందుకు లబ్ధిదారులు పెద్దగా ముందుకు రావడం లేదు. అధికారులకు ఇది పెద్ద సమస్యగా మారింది. జిల్లాలో ఈ పథకం కింద ఇప్పటి వరకు ఆశించిన ఫలితాలు రాలేదు. ఈ ఏడాది లక్ష్యాల్లో పదిశాతం కూడా అధిగమించలేదు. గొర్రెల కాపరులకు ఆర్థిక తోడ్పాటునందించేందుకు 75 శాతం సబ్సిడీతో గొర్రెలు పంపిణీ చేయాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించిన సంగతి విదితమే. ఈ పథకం కింద గొల్ల, కురుమ, యాదవ సంఘాలకు రెండు విడతలుగా సబ్సిడీతో గొర్రెలను పంపిణీ చేసేందుకు సర్కార్ నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 45163 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా ఇందులో 20వేల మంది లబ్ధిదారులకు ఈ ఏడాది గొర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు కేవలం 1516 యూనిట్లు మాత్రమే పంపిణీ చేశారు. ఈ పథకం ప్రారంభించి రెండునెలలు గడిచినప్పటికీ పదిశాతం కూడా లక్ష్యాలు సాధించలేదు. గొర్రెలు ఫలానా చోటే కొనుగోలు చేయాలని నిబంధన పెట్టడంతో ఈ ప్రక్రియ ముందుకు వెళ్లలేదు. గతంలో జిల్లాకు సంబంధించిన గొర్రెలను పొరుగున ఉన్న కర్నాటకలోని దావణగిరి, చిత్రదుర్గ జిల్లాల నుంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే గొర్రెలు అమ్ముతామని ముందు హామీ ఇచ్చిన అక్కడ సంఘాల సభ్యులు ఇపుడు అమాంతంగా ధరలు పెంచేశారు. ఈ రెండు జిల్లాల్లో మొత్తం గొర్రెల సంఖ్య కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ రెండు జిల్లాల్లో గొర్రెలకు డిమాండ్ పెరగడంతో దళారులు రంగ ప్రవేశం చేసి ధరలు పెంచేశారు. దీంతో అక్కడ గొర్రెలను కొనుగోలు చేయడం కష్టంగా మారింది. ఈ విధానం మార్చాలని అధికారులు కోరడంతో ప్రభుత్వం నిబంధనలను కొంత సడలించింది. గొర్రెలు కొనుగోలు చేస్తున్న కర్నాటకలోని రెండు జిల్లాలతో పాటు అదనంగా మరో మూడు ప్రాంతాలను ఎంపికచేసేందుకు అనుమతి ఇచ్చింది. కర్నాటకలోని షిమోగా జిల్లా, బళ్లారి జిల్లా హొస్‌పేట, ఆంధ్రాలోని చిత్తూరు జిల్లాలో గొర్రెలు కొనుగోలుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. దీంతో కొంత సమస్య పరిష్కారమైంది. ఈనెలలో బాగానే గొర్రెలు కొనుగోలు చేసి పంపిణీ చేశారు. అయితే ఇపుడు కొత్త చిక్కువచ్చింది. గొర్రెల పంపిణీ పథకం కింద లబ్ధిపొందేందుకు పేర్లు నమోదు చేసుకున్న లబ్ధిదారులందరూ ప్రభుత్వానికి తమ వాటా కింద సొమ్ము చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. జిల్లాలో 45163 మంది గొర్రెలకాపరులు తమ ప్రాంతాల్లోని సహకార సంఘాల్లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ పథకం ప్రారంభానికి ముందు కేవలం పదివేల మంది సభ్యులు ఉండగా గొర్రెల పంపిణీ పథకం ప్రకటించగానే 45163 మంది సభ్యులయ్యారు. ఇంత పెద్ద సంఖ్యలో సభ్యులు ఉండడంతో ప్రభుత్వం రెండేళ్లలో వీరందరికీ సబ్సిడీపై గొర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం 20వేల మందికి గొర్రెలు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఈ మేరకు గ్రామాల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. కానీ లబ్ధిదారులందరూ తమ వాటా కింద చెల్లించాల్సిన 25శాతం సొమ్మును చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. ఇప్పటి వరకు జిల్లాలో కేవలం 2వేల మంది మాత్రమే ప్రభుత్వానికి డీడీలు చెల్లించారు. ఇందులో 1516 మందికి గొర్రెలు పంపిణీ పూర్తయింది. మరో 300 మంది గొర్రెలు కొనుగోలు చేసేందుకు కర్నాటకకు వెళ్లారు. ఇంకా గొర్రెలు పంపిణీ చేయాల్సింది 250 యూనిట్లు లోపే ఉంది. వారం రోజుల్లో వీరందరికీ కూడా గొర్రెల పంపిణీ పూర్తవుతుంది.

ఇక మిగతా లబ్ధిదారుల నుంచి డీడీలు తీసుకుని వారికి కూడా గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అయితే లబ్ధిదారుల్లో చాలా మంది తమ వాటా కింద డీడీలు చెల్లించేందుకు ఆసక్తి చూపడం లేదు. అధిక ధరలకు వీటిని కొనుగోలు చేసి తీసుకువచ్చినా వాతావరణం తేడాతో కొన్ని గొర్రెలు చనిపోతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం ఈ పథకం కింద కొనుగోలు చేసి తీసుకువచ్చిన 97 గొర్రెలు ఇప్పటి వరకు చనిపోయాయి. దీంతో ఇపుడు అధికారులకు ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లడం సవాల్‌గా మారింది.

వర్షం.. హర్షం..

జిల్లాలో విస్తారంగా వర్షాలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : ఊరిస్తున్న వరుణుడు పంటలకు ఊపిరి పోశాడు. ఎండుముఖం పడుతున్న పంటలు చిగురించాయి. రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు జొన్న, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు ఊపిరి పోశాయి. ప్రస్తుతం పంటలు పచ్చగా కళకళలాడుతూ కనువిందు చేస్తున్నాయి. ఈ సారి ఖరీఫ్ కలిసి వస్తుందనే గంపెడాశతో రైతులున్నారు. ఖరీఫ్‌లో జిల్లాలో ఎక్కువగా జొన్న, మొక్కజొన్న, పత్తి పంటలను సాగు చేశారు. గత ఏడాది పత్తి పంటకు మంచి డిమాండ్ లభించటంతో ఈ సారి అధికంగా సాగుచేశారు. జిల్లా సాధారణ విస్తీర్ణం 160630 హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 114676 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలను సాగు చేశారు. పత్తి పంట 60,066 హెక్టార్లు సాధారణ విస్తీర్ణంగా అధికారులు అంచనాలు తయారు చేయగా ఇప్పటికే 70 వేల హెక్టార్లు సాగు చేశారు. అధికారుల అంచనాలు మించి పోయింది. అదే విధంగా మొక్కజొన్న 50834 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా 36985 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేశారు. ఖరీఫ్ ప్రారంభంలో మురిపించిన వర్షాలు తర్వాత ముఖం చాటేశాయి. దీంతో రైతన్నల్లో కలవరం మొదలైంది. ఖరీఫ్‌లో పెట్టిన పెట్టుబడులు వస్తాయో రావోనని ఆందోళన చెందారు. జొన్న, మొక్కజొన్న, పత్తి పంటలు పూత, కాయ దశలోకి చేరాయి. పంటలను కాపాడుకునేందుకు శతవిధాల ప్రయత్నాలు సాగించారు. కొన్ని చోట్ల ట్యాంకర్లతో నీటిని వదిలి పంటలను కాపాడుకున్నారు. వర్షాల కోసం పూజలు, యాగాలు మొదలు పెట్టారు. శివాలయాల్లో మహదేవుడికి జలాభిషేకాలను నిర్వహించారు.

చివరకు వాన దేవుడు కరుణించడంతో మూడు రోజులుగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈనెల 25న కురిసిన వర్షానికి జిల్లాలో 8.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా 26న కురిసిన వర్షానికి 33.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా శేరిలింగంపల్లి 93.0 మి.మీ నమోదైంది. నగర శివారులో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయంగా మారాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురియటంతో పంటలు కనువిందు చేస్తున్నాయి. కానీ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం తక్కువగా నమోదైంది. తలకొండపల్లి, కడ్తాల, మాడ్గుల, ఆమనగల్లు మండలాల్లో అతితక్కువగా వర్షపాతం నమోదైంది. జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలిలా ఉన్నాయి. శేరిలింగంపల్లి 93.0 మి.మీ, సరూర్‌నగర్ 83.4, హయత్‌నగర్ 80.0, అబ్దుల్లాపూర్ 80.0, గండిపేట 56.0, రాజేంద్రనగర్ 56.0, శంకర్‌పల్లి 51.4, యాచారం 28.0, శంషాబాద్ 38.4, కొందుర్గు 34.8, చౌదరిగూడ 34.8, బాలాపూర్ 28.8, ఇబ్రహీంపట్నం 27.4, మొయినాబాద్ 26.2, కొత్తూరు 26.4, నందిగామ 26.4, చేవెళ్ల 22.6, ఫరూఖ్‌నగర్ 18.0, మహేశ్వరం 10.0, షాబాద్ 17.2, కేశంపేట 10.8, కందుకూరు 16.8, మంచాల 19.6, తలకొండపల్లి 3.5, ఆమనగల్లు 2.0, మాడ్గుల 7.4, కడ్తాల 2.0.



పచ్చగా కళకళలాడుతున్న మొక్కజొన్న

నిబంధనలు పాటించకుండా 'ఫార్మా' భూసేకరణ

పార్లమెంటరీ స్థాయి సంఘ కమిటీకి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

ప్రజల గొంతు నొక్కి నిబంధనలకు విరుద్ధంగా ఫార్మాసిటీకి వేలాది ఎకరాల భూసేకరణ చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. అన్ని నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా చేస్తున్న భూసేకరణ సేకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేష్, కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ చైర్మన్ కోదండరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి తదితరులు శనివారం పార్లమెంటరీ (శాస్త్ర, సాంకేతిక, పర్యావరణ, అటవీ)స్థాయి సంఘం కమిటీ చైర్మన్ రేణుకాచౌదరిని కలిసి వినతి పత్రం అందచేశారు. ఫార్మాసిటీ భూసేకరణపై వారు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పేద రైతుల నుంచి బలవంతంగా భూములు గుంజుకుంటున్నారని, ప్రజాభిప్రాయసేకరణ తూతూ మంత్రంగా జరుపుతున్నారని ఆరోపించారు. నిబంధనల మేర ప్రజాభిప్రాయసేకరణ చేయడం లేదని అన్ని నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఒక్క ఎకరం కూడా తీసుకోకుండానే హైదరాబాద్ ఫార్మాసిటీ పేరుతో భూసేకరణ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసలు ఇక్కడ ఏ ప్రాజెక్టులు వస్తాయి? ఎలాంటి ప్రాజెక్టులు వస్తాయి? అనేదానిపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే భూసేకరణ చేయడం దారుణమన్నారు. ఇతర దేశాల వారు నిరాకరించిన సంస్థలను ప్రభుత్వం ఆహ్వానించి ఇక్కడ కంపెనీలు ఏర్పాటు చేస్తుందని దీనిపై విచారించాలని కోరారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినేవిధంగా కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారని ఇందువల్ల తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. వీరితోపాటు కిసాన్‌సెల్ కో చైర్మన్ అన్వేష్‌రెడ్డి, సలహాదారుడు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :

అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ అన్నారు. శనివారం సచివాలయం నుంచి బతుకమ్మ చీరల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, డైరక్టర్ రామయ్యార్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వచ్చేనెల 15వ వరకు అన్ని గోడౌన్లలోకి స్టాక్ చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెప్టెంబర్ 15 తేదీలోపు గోడౌన్ల నుంచి స్టాక్ గ్రామాల్లోని గోడౌన్లకు చేరేలా చూసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 18, 19 తేదీల్లో అర్హులైన మహిళలకు చీరలను అందించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జేసీ సుందర్ అబ్నార్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో దాదాపు 4 లక్షల చీరలను అర్హులైన మహిళలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి 18 ఏళ్ల నిండిన మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ విజయవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో భవాని శంకర్, డీఆర్‌డీవో ప్రశాంత్‌కుమార్, ఏఆర్‌డీవో ఉమారాణి తదితరులున్నారు.

'చట్టాలపై అవగాహన పెంచుకున్నప్పుడే నేరాలు తగ్గుతాయి'

ఇబ్రహీంపట్నం: విద్యార్థులు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకొన్నప్పుడే చాలా వరకు నేరాలను అదుపులో పెట్టవచ్చని ఇబ్రహీంపట్నం కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భానుమతి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. చట్టాలపై అవగాహన లేని కారణంగా చాలా వరకు నేరాలకు పాల్పడి శిక్షలకు గురౌతున్నారని ఆమె అన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు దూరంగా ఉండాలని అన్నారు. ఒక్కసారి ఈ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు అంధకారమవుతుందని ఎవరూ ఉద్యోగాలు కూడా ఇవ్వరని పాస్ పోర్టుకూడా పొందలేరనేది గుర్తెరుగాలన్నారు. మోటారు వాహనాల చట్టంపై ఆమె వివరించారు. అడిషినల్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల సేవనకు దూరంగా ఉండాలని అన్నారు. భవిష్యత్తు తీర్చిదిద్దుకోవడమనేది విద్యార్థుల చేతుల్లోనే ఉందని అన్నారు. విద్యా చట్టంపై ఆమె వివరించారు. విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకుని ఇతరులకు చెప్పాలని సూచించారు. అనంతరం మహిళా సమానత్వ దినోత్సవంలో వీరు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.కేశవరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.తారయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జి.వనజాత, ఆర్.శ్రీను, ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.సుగుణాకర్‌రెడ్డి, కార్యదర్శి పి.రాములు, ఏజీపీ భద్రప్పలు పాల్గొన్నారు.

తండాల్లో గిరిజనులదే రాజ్యం: మంత్రి జూపల్లి కృష్ణారావు

కడ్తాల్ : రాబోయే రోజులలో గిరిజన తండాలలో గిరిజనులదే రాజ్యమని ఆదిశగానే ముఖ్యమంత్రి కేసీఆర్ 500 జనాభా కలిగిన అన్ని గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తండాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల మండలం చల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని టాక్‌రాజ్‌గూడ తండాలో శనివారం మాజీ ఎంపిటిసి దివంగత దాస్యనాయక్ విగ్రహాన్ని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, కిష్టారెడ్డితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి కృష్ణారావు మాట్లాడుతూ దాస్యనాయక్ మృతి గిరిజనులకు తీరని లోటన్నారు. టాక్‌రాజ్ గూడలో సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని స్థానికులు కోరగా మంత్రి చేస్తామని హామీ ఇచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గానికి సాగు, తాగునీటి కల్పనకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 70 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయని విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ,పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గానికి సాగునీరందిస్తామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తుంటే కోదండరాం, కొందరు నాయకులు విమర్శలు చేయడం మొదలు పెట్టారని మండిపడ్డారు. తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చడమే కేసీఆర్ లక్ష్యమన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా తెల్లరేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు నిండిన వారందరికి చీరలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ దాస్యనాయక్ ఎంపిటిసిగా గిరిజనులకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ చైర్‌పర్సన్ ద్యాప విజితారెడ్డి, జడ్పిటిసి నర్సింహ, సింగిల్ విండో చైర్మన్ దశరథ్ నాయక్, సర్పంచ్‌లు వేణుగోపాల్, నర్సింహ్మ, శేఖర్ గౌడ్, మైసిగండి మైసమ్మ ఆలయ ఫౌండర్ ట్రస్టీ సిరోలిపంతూ, మాజీ ఎంపిపిలు సి.ఎల్.శ్రీనివాస్ యాదవ్,వుట్ల రాంరెడ్డి, నాయకులు తులసీరామ్ నాయక్, హన్మనాయక్, దశరథ్ నాయక్, బాల్‌రామ్, బాస్కర్, లక్ష్మీ, రాములు తదితరులు పాల్గొన్నారు.

వీధివీధినా గణనాథుడు

విభిన్న ఆకారాలతో ఆకట్టుకుంటున్న గణపతులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :

గల్లీగల్లీకి గణనాథుడు కొలువుదీరాడు. పార్వతీ తనయుడిని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. గణపతిబప్పా మోరియా అంటూ మండపాలు మార్మోగుతున్నాయి. విభిన్న ఆకృతులతో గణపతులు ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం జిల్లాలో వినాయక చవితి పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాల్లో యువకులు తమ కాలనీల్లో మండపాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. చవితి రోజున వినాయకుడిని మండపాల్లో ప్రతిష్టించారు. పసుపు, కుంకుమ, గంధం, అగరవత్తులు, కర్పూరం, తమలపాకులు, వక్కలు, పూలు, పూలదండలు, పండ్లు, బెల్లం సమర్పించుకున్నారు. రాత్రి భజనమండలిల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని చోట్ల వివిధ రకాల ఆటలు ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మండపాల వద్ద పూజలు చేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వినాయక పూజల్లో పాల్గొన్నారు. భజన కార్యక్రమంలో స్వయంగా ఆయన పాటలు పాడటం విశేషం. అపోలో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పూజలు చేశారు.



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి హరితహారం కార్యక్రమంను విజయవంతం చేయాలని ఇస్మాయిల్‌ఖాన్‌గూడ సర్పంచ్ గొంగ్గళ్ళ మాధవిబాలేష్ అన్నారు. మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌గూడ గ్రామంలో శనివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ సభ్యులు శంకర్, వెంకటేష్, పశువైద్య సిబ్బంది భగవాన్‌గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు. -ఘట్‌కేసర్ రూరల్

ఏకదంతా.. నమోస్తుతే



నాగారం ఈస్ట్ గాంధీ నగర్ కాలనీలో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడి వద్ద వైస్ ఎంపీపీ స్వప్న వెంకట్‌రెడ్డి, తదితరులు



ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో పూజలో పాల్గొన్న యువకులు, తదితరులు



కీసరలో భరతమాత విగ్రహంతో కూడిన వినాయకుడిని ప్రతిష్ఠించిన యువత

కీసర: కీసర మండలంలో వినాయక చవితి సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం జరిగిన వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండల పరిధి లోని ఆయా గ్రామాలలో వినాయకుడిని ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. మొదటి రోజు కావడంతో యువత ఎంతో ఉత్సహంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండలంలో..

ఘట్‌కేసర్: వినాయక చవితిని ఘట్‌కేసర్ మండలంలో శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. అయా గ్రామాలలోని వాడవాడలలో గణనాథులను ప్రతిష్ఠించారు. ఘట్‌కేసర్ గ్రామపంచాయతీ వద్ద ఆర్‌కె శివాజీ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు చామకూర మల్లారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు తూళ్ల వీరేందర్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని బ్రూక్‌బాండ్ కాలనిలో శివ బాలుర హస్టల్‌లో, బాలాజీనగర్‌లోని యూనివర్సల్ ఆధ్వర్యంలో, అన్నోజిగూడలో సూర్య యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథులకు ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీపీ బండారి శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, సహకార సంఘం చైర్మన్ గొంగ్గళ్ల స్వామి, సర్పంచ్ గాందారి లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అకిటి బాల్‌రెడ్డి, ఎంపీటీసీలు మేకల నర్సింగ్‌రావు, మంకం రవి, నాగులపల్లి రమేష్, నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, బొయపల్లి కొండల్‌రెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రామోజీ, సత్తిరెడ్డి, శరత్‌చంద్రారెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, అంజిరెడ్డి, బండారి దాసు, కందకట్ల పద్మారెడ్డి, సిఐ ప్రకాష్, వేముల సంజీవగౌడ్, డొక్కని బిక్షపతిగౌడ్, కందుల కుమార్, మెట్టు నర్సింహారెడ్డి, పద్మారాజా చారీ, బర్ల హరి శంకర్, ఎండీ సిరాజ్, నవీన్, బాను ప్రకాష్, ఓరుగంటి వెంకటేష్, బైనగారి నాగరాజు, అకిటి నర్సింహారెడ్డి, కొత్త చక్రపాణి, రమేష్, నవీన్‌ప్రకాష్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్‌లో..

ఘట్‌కేసర్ రూరల్: మండలంలోని పలు గ్రామాలలో వినాయక చవితిని కన్నుల పండువగా నిర్వహించారు. మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, ఏదులాబాద్, మరిపల్లిగూడ, ప్రతాప్‌సింగారం, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, యంనంపేట్, కొండాపూర్, వెంకటాపూర్ తదితర గ్రామాలలో శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. మండపాలను విద్యుత్ద్దీపాలతో అలంకరించారు. వేడుకలలో యువకులు, చిన్నారులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో నాయకులు బాలేష్, వెంకటేష్. శంకర్, పరమేష్, జి. సత్యం, చంద్రకాంత్, మహేందర్, నాగేష్, మేకల షానూర్‌బాబు, అరిగే కొండల్, గూదె సురేష్, శివ, చందు, శ్రీశైలం, నాగార్జున్, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.



బల్‌దేవ్ యూత్ అధ్వర్యంలో పూజలు చేస్తున్న ఎంపీటీసీలు

ఘనంగా రుషీ పంచమి వేడుకలు



గాయత్రీ పీఠంలో గురు దంపతులకు పాద పూజలు చేస్తున్న తత్వానంద రుషీ దంపతులు

ఘట్‌కేసర్: రుషీ పంచమి సందర్భంగా మండలం పరిధి అన్నోజిగూడలోని శ్రీ గాయత్రీ పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం తత్వానంద రుషీ దంపతులు పలువురు బ్రాహ్మణ గురు దంపతుల కాళ్లుకడిగారు. ఈ సందర్భంగా తత్వానంద రుషీ దంపతులు మాట్లాడుతూ గురువులను పూజించడం లోకకల్యాణంలో బాగమన్నారు. ఈ సందర్భంగా గాయత్రీ పీఠంలోని సప్త రుషీ ధ్యానమందిరంలో గల సప్త రుషుల ప్రదోష పూజలు కనుల పండువగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ గురుభక్తితో ఉండటంతో సమాజంలో విలువలుపెంపొందుతాయని తెపిపారు. అనంతరం పలువురు బ్రాహ్మణ గురువులను సన్మానించారు.

జీహెచ్‌ఎంసీ, జల మండలి సహకారంతో హెచ్‌బీ కాలనీ ఇందిరానగర్ చౌరస్తా పార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన వాటర్ ఏటీఎంను శనివారం సాయంత్రం మేయర్ బొంతు రామ్మోహన్ ప్రారంభించారు. ఈ ఏటీఎంలో రూపాయి కాయిన్ వేస్తే అర లీటర్ స్వచ్ఛమైన తాగునీరు వస్తుంది. కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, డీసీ పంకజ, కార్పొరేటర్ అంజయ్య, నాయకులు సుభాష్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు. -కాప్రా



ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

ఘట్‌కేసర్: ఓబీసీల రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంటు, రాజ్యసభలలో చట్టబద్దత కల్పించేందుకు కమిషన్ ఏర్పాటు చేయడంతో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి బీజేపీ కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. శనివారం ఘట్‌కేసర్ అంబేద్కర్ చౌరస్తాలో ఓబీసీ మోర్చ, ఘట్‌కేసర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, మండల అధ్యక్షుడు కంభం లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ ఓబీసీల వర్గీకరణకు చట్టబద్దత కల్పించడానికి కమిషన్ ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చిన నర్సింహా, గుండ్ల వెంకటేష్, మేడబోయిన బాలరాజు, గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షు డు నానావత్ బిక్కునాయక్, గుండ్ల బాల్‌రాజ్, పి.పాండు, బుచ్చయ్య, కరుణాకర్, చంద్రశేఖర్, రాంలఖన్, రాజ్యలక్ష్మి, రఘు పాల్గొన్నారు.

'విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

కీసర: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగు రాజిరెడ్డి అధ్వర్యంలో తహసీల్దార్ వెంకట ఉపేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలను విముక్తి చేసిన విమోచన దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకుండా కేసిఆర్ మజ్లిస్ పార్టీలకు మద్దతు పలుకుతూ తెలంగాణ సాముధ పోరాట యోధులను అవమాన పరుస్తున్నారని నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ,కిసాన్‌మోర్చా అధ్యక్షుడు బాల్‌రాజ్, శ్రీనివాస్, ఎమ్. వెంకటేష, జి.శ్రీనివాస్, శ్రీశైలం, దుర్గేష్, కృష్టారెడ్డి, మెట్టు మహేందర్‌యాదవ్ పాల్గొన్నారు.



తహసీల్దార్ ఉపేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు


ఘనాపూర్ గణనాథుని పూజలో పాల్గొన్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్


మహేశ్వరం మండలం గుర్రంగూడలో గణనాథుడు


ఆమనగల్లు మార్కండేయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..


తుక్కుగూడ వినాయక మండపంలో గణనాథుడిని దర్శించుకున్న వీరేందర్‌గౌడ్


శామీర్‌పేట్ ఆద్రాస్‌పల్లిలో పూజలో పాల్గొన్న సర్పంచ్ పత్తి యాదగిరి, యువకులు


చేవెళ్ల మండల కేంద్రంలోని రజక నగర్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడు


తాండూరు భద్రేశ్వరచౌక్‌లో పూజలో పాల్గొన్న మంత్రి మహేందర్‌రెడ్డి

జైజై గణేశా..

నవరాత్రోత్సవాలకు వాడవాడలా గణనాథులు కొలువుదీరారు. మండపాలను ఉత్సవ కమిటీలు అందంగా ముస్తాబు చేశారు. తొలిరోజు శుక్రవారం మహాగణపతి ఘనంగా పూజలందుకున్నాడు. విభిన్న రూపాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తితో ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు.

- ఘనంగా నవరాత్రోత్సవాలు ప్రారంభం
- వాడవాడల కొలువుదీరిన గణనాథులు
- విభిన్న ఆకృతుల్లో ప్రతిమలు


ఇబ్రహీంపట్నంలో...


జినుగుర్తిలోని ఏకశిల వినాయకుని ప్రత్యేక పూజలో ఎంపీ కవిత, మంత్రి, కలెక్టర్ దివ్య


ఏకశిల వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ


చేవెళ్ల అంబేద్కర్ కాలనీలో...


మేడ్చల్‌లో పూజలో పాల్గొన్న సీఐ, సర్పంచ్


వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో కలెక్టర్, ఎస్పీ అన్నపూర్ణ


తాండూరు పట్టణం వినాయక్‌చౌక్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం


ఘట్‌కేసర్‌లో వినాయక పూజలో పాల్గొన్న ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


పుట్టపహాడ్‌లో ప్రతిష్ఠించిన మట్టి గణనాథుడు



నక్కగుట్టతండాలో గణనాథుడికి పూజలు చేస్తున్న ఎంపీపీ దంపతులు


కొడంగల్ చౌరస్తాలో ప్రతిష్ఠించిన గణనాథుడు


నందిగామలో గణనాథుడికి ప్రత్యేక పూజలు


దోమ మండల పరిధిలోని పాలెపల్లిలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం



మైసిగండిలో...


ఆమనగల్లులో...

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్ల గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్స్‌లెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా



వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18:7 (3) 14 : 15 (4) 17:8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4}y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
